Assembles Of The Living Elohim (1. Tim 3:15) India presents............ వాక్యంతో పరిశీలించండి. సత్యాన్ని నేర్చుకోండి.

Satyamunakai Poratam REGD. No. 67970 / 97

# సత్యమునకై పోరాటం

Regd. Monthly Newspaper
Postal Regd. No. H/APM/01/2009-2011
Valid upto 12/2011
Posted on 30th of Every Month
Annual Subscription Rs. 50/-
To :

Editor & Publisher :
Bro. Isaac E. Kusuma
Malikipuram - 533 253
E.G. Dist. (A.P.) India.

Website : www.aotle-india.org
E-mail : satyamunakaiporatam@gmail.com
Office : Ph : 98493 85038

VOLUME : 13 ETHANIM-BUL 5770 (OCTOBER 2009) PAGES:4 ISSUE 141

హెచ్చరిక:- ఈ పత్రిక ఖండితముగా సత్యాన్వేషుల కొరకు మాత్రమే గాని క్రైస్తవ మతశాఖల వారి కొరకు కాదు

# పాస్టర్లను నమ్మి పాతాళానికి పోకండి

**గ్రీన్** పాశ్చర్స్ (పచ్చిక బయళ్ళు)లో గొఱ్ఱెలను మేపేవారిని పాస్టర్స్ అన్నారు. పాస్టర్ అంటే గొఱ్ఱెలను మేపువాడని అర్ధం. దేనితో మేపాలి అంటే పచ్చికతో మేపాలి. పచ్చిక అంటే ఏమిటి? పచ్చిక అంటే వాక్యం. (కీర్తనలు 23వ అధ్యాయం). మరి నేటి పాస్టర్లు దేనితో గొఱ్ఱెలను మేపుతున్నారు? ప్రశస్తమైన వాక్యమును వదిలేసి, ఆచార సాంప్రదాయములతో, డినామినేషన్/మిషన్ బోధలతోను, లేఖనములకు అతకని వాక్యములను తీసి డినామినేషన్ అనే ముసుగులు తొడిగి, గొఱ్ఱెలను దారితప్పించి ఎవరి పబ్బం వారు గడుపుకుంటున్నారు. మీరు ఖచ్చితమైన వాక్యం చెప్పండి, పాస్టర్లే మిమ్మల్ని వారి దరికి రానివ్వరు. నేను నా చిన్నతనం నుండీ చూస్తున్నాను, రక్షణ పొందిన 25సం॥లు నుండి చూస్తున్నాను. నాకు ఇంతవరకూ ఉన్నది ఉన్నట్టుగా బోధించే పాస్టర్స్ కనపడలేదు. ఎక్కడో కోటికో, పదివేలకో ఎవరో ఒకరు ఉన్నారేమో? అదీ అనుమానమే: అసలు పాస్టర్లే దయ్యాలుగా ఉన్నారు. దయ్యము అంటే ఏమిటో మీకు తెలుసా? సత్యమును అంగీకరించని ఆత్మయే దయ్యము. పాస్టర్లు సత్యాన్ని నమ్మరు, వారి విశ్వాసులను నమ్మనివ్వరు, పైగా సత్యము చెప్పేవారిపై నిందలు మోపుతారు. నేను 25సం॥ల సేవా అనుభవంలో గొప్పగొప్ప, పెద్దపెద్ద మహామోతుబారులనబడిన పాస్టర్లను చూసాను, వారితో వివాదపడ్డాను. సత్యమును వారికి పత్రిక ద్వారా, ఇ-మెయిల్ ద్వారా, ఫోన్ ద్వారా, ఉత్తరాల ద్వారా, ఎస్.ఎమ్.ఎస్‌ల ద్వారా తెలియపరిచాను. చాలామంది మౌనం వహించారు, కొంతమంది అడ్డం తిరిగారు, మరికొందరు రౌడీయిజం చేయడానికి చూసారు. ఇలా తప్పించుకున్నారే గాని ధైర్యంగా బైబిలులో ఉన్నది ఉన్నట్లుగా బోధించేవారు నాకు కనబడలేదు. బైబిలులో ఉన్నది ఉన్నట్లుగా నేను వింటాను, నేను బోధిస్తాను అని చెప్పి ముందుకు వచ్చినవారు సహితం, సత్యము విన్నాక సైలెంట్ అయ్యిపోయారు. అంటే వారి పరిచర్య ప్రారంభం నుండీ అబద్దాలనే నమ్మారు, అబద్దాలనే బోధిస్తున్నారు, అబద్దాలతోనే సేవచేస్తున్నారు. బోధ మార్చుకోవడానికి ఎవరూ ఇష్టపడడంలేదు.

పరిపూర్ణమైన సత్యము వస్తున్నా, అపరిపూర్ణమైన స్థితిలోనే ఉండడానికి ఇష్టపడుతున్నారు. అందుకే పాస్టర్లను నమ్మి నరకానికి పోవద్దని విశ్వాసులను హెచ్చరిస్తున్నాను. ప్రతీ డినామినేషను/మిషను పాస్టర్లు సెంటిమెంట్స్‌తో విశ్వాసులను బంధిస్తున్నారు. విశ్వాసులు ఎదుట బోధకులను చూసి అసహ్యించుకుంటారే గాని వారి దొంగబోధకులను, వారి దొంగబోధలను పసిగట్టుటలేదు. అందుకే విశ్వాసులకు సత్యము తెలియుటలేదు.

నేను మా డినామినేషన్/మిషన్ (ది పెంతెకోస్తు మిషన్) పాస్టర్లను వాక్యంతో నిలదీసాను. ఏదేదో సోది చెప్పడం మొదలెట్టారు. అలా కాకుండా వాక్యంలో చూపించమన్నాను. వాక్యంలో చూపించలేక, నేను వాక్యంలో చూపించిన దానిని నమ్మలేక, (ఎందుకంటే అది వారి మిషనుకు వ్యతిరేకముగా ఉన్నది గనుక) మేము సర్వమూ వదిలి వచ్చాం, ఈ సేవ చాలా గొప్పది, మేము పెళ్ళిళ్ళు చేసుకున్నవారికంటె గొప్ప అంటూ వేషధారణ మాటలు మాట్లాడారు. వాటిని ఖండించి: సర్వమూ వదిలి వచ్చారు గనుకనే సత్యమును మాట్లాడాలి, సత్యమును బోధించాలి. ఆది అపోస్తలుల విశ్వాసమును ధైర్యంగా బోధించాలి, అబద్దబోధలను ఖండించాలి అని చెప్పాను. ఆ దెబ్బకు తట్టుకోలేక పత్రిక వెనక్కి త్రిప్పి పంపడం, తప్పుడు ఉత్తరాలు వ్రాయడం, తన్నుతాం అని బెదిరించడం, మా సేవవేరు-మీ సేవ వేరు అనడం, నీవు చెప్పినది మేము వినం అనడం, నీవు చెపితే మేము వినాలా? అని అనడం మొ॥నవి చేసారు, చేస్తున్నారు. ఇందులో కరాటే నేర్చిన పాస్టరుగారు ఒకాయన ఉన్నాడు. ఈయనైతే మరీ నీచంగా లెటర్స్ వ్రాయడం: నిందలు మోపడం, నేను చేయలేని పనులు చేసానని ఘోరమైన నేరాలు మోపడం మొదలెట్టాడు. కనిపిస్తే కొడతానని బెదిరించడం చేసాడు. నేను ఏ విషయాన్నైనా ప్రార్ధనా పూర్వకంగా పరమతండ్రి గైడెన్స్ ప్రకారంగా చేస్తుంటాను. నేను పరిచర్య ప్రారంభం చేసిన నాటినుండి ఇంతవరకూ నాకు మేలు చేసిన వ్యక్తులను మరచిపోలేదు, కీడుచేసిన వ్యక్తులను మరచిపోలేదు. సమయం వచ్చినప్పుడు ఎవరికి ఎలా సమాధానం చెప్పాలో అది చెప్పక మానలేదు. ఈ కరాటే పాస్టర్ విషయమై నేను ఆలోచిస్తూనే ఉన్నాను. ఇతనికి పరిశుద్ధాత్మలేదు, దైవభయం అసలే లేదు. ఇతను మిషనుకోసం ప్రాకులాడుతున్నాడే గాని పరమతండ్రి సత్యము కోసం గానీ, ఆది అపోస్తలుల బోధకోసం గానీ పోరాడుతున్న వ్యక్తి కాదు. సత్యస్వరూపియైన ఆత్మ ఇతనికి లేదని పరమతండ్రి నాకు బయలుపర్చాడు. ఇతను శారీరకంగా ఉప్పొంగడం, మిషనులో ఉండి దానిని పొగుడుకోవడం తప్ప ఏమీ తెలియదని పరిశుద్ధాత్మ నాకు బయలుపర్చింది. డినామినేషన్ పాస్టర్లందరూ ఇతనిలాగే మిషనుల్లో కూరుకుపోయి, బయటకు రాలేక, లోపల ఉండి ఇమడలేక: బ్రతకలేక-చావలేక బానిసత్వం చేస్తున్నారు. ఎవడికీ సత్యసంబంధమైన రోషం లేదు. పవిత్రమైన ఆలోచనలు లేవు. మిషన్ వదిలితే బ్రతకలేరు, ధైర్యంగా అన్ని డినామినేషనుల వారికీ వాక్యం బోధించలేరు. డినామినేషన్ బానిసలు, దాస్యపు ఆత్మ కలిగిన దౌర్భాగ్యస్థితిలో ఉన్నారు. అందుకే మిషన్ బానిస్వం నుండి బయటకు రాలేక, ఎలాంటి నీచమైన నిందలు మోపడానికీ వెనుకాడుటలేదు. మా సహోదరులలో కూడా కరాటె ఫైటర్స్ ఉన్నారు. ఇతను వ్రాసిన ఉత్తరాలు చూసిన మా సహోదరులు "పదండి బ్రదరూ వాడి దగ్గరకు వెళ్ళి వాడి సంగతేమిటో చూసి వద్దాం" అన్నారు. మా సహోదరులను ఉరడించి 2.సమూ 16:5-14 వచనాలు వివరించి, ఫరో ఎందుకు కఠినమవుతున్నాడో (నిర్గమ 4:21,14:4) అదీ వివరించి,శత్రువును ఎప్పుడు బంధించాలో (2.రాజులు 6:31-33) ఎప్పుడు భోజనం పెట్టి పంపించాలో (2.రాజులు 6:10-23) చెప్పడం జరిగినది.

రీసెంట్‌గా పరమతండ్రి నాదగ్గరకు ఒక కరాటె ఇన్‌స్ట్రక్టర్‌ను పంపించాడు. ఆయన **"ఆంధ్రా బ్రూస్‌లీ"** అవార్డు గెల్చుకున్న గొప్ప వీరుడు. అతడ్ని చూసిన తర్వాత ఇతడికి ఫోన్ చేసాను. "కరాటె ఫైట్‌కి అయితే ఆయనతో, వాక్యంతో ఫైట్‌కి అయ్యితే నాతో" రమ్మన్నాను. సమాధానం లేదు. ఇప్పుడు చెప్పండి. ఇతను పరమతండ్రికి భయపడ్డాడా? లేక కరాటే ఇన్‌స్ట్రక్టర్‌కి భయపడ్డాడా? పోలీస్ స్టేషన్‌అంటే జడుస్తారు, కోర్టు అంటే జడుస్తారు, కరాటే ఇన్‌స్ట్రక్టర్/కరాటె ఫైటర్స్‌అంటే జడుస్తారు. కాని పరమతండ్రికి జడవరు పాస్టర్లు. నేను బలహీనంగా ఉన్న సమయంలో నాపై చాలా సవాళ్ళు విసిరాడు, తన్నుతానని, కనిపిస్తే కొడతానని, చాలా ఘోరమైన నేరాలతో, నిందలతో నాకు లెటర్స్ వ్రాసాడు. ఇతడు వ్రాసిన ఘోరమైన నేరములతో కూడిన ఉత్తరములు పోలీస్ స్టేషన్‌కి అందజేస్తే ఇతడు ఈపాటికి జైలుకి వెళ్ళవలసిఉండేది. చేసేది పాస్టర్ పని, వ్రాసేవన్నీ అబద్దాలు, బోధించేవన్నీ అబద్దాలు. ఎవరైనా బలహీనంగా ఉంటే వాళ్ళపై తెగ రెచ్చిపోతారు. బలంగా ఉండేవాళ్ళ జోలికి వెళ్ళరు. వీళ్ళా దైవసేవకులు? పరమతండ్రిని నమ్ముకున్నవాడెవడైనా పరమతండ్రి బలాన్ని ఉపయోగించాలి గాని పనికిమాలిన శరీరడంబాన్ని, ఈలోకపు అధికారాన్ని, లేక మిషను బలాన్ని ఉపయోగించకూడదే? బైబిల్లో భక్తులు పరమతండ్రి బలాన్ని ఉపయోగించారు: 2రాజులు 6:15-17, 2సమూ 16:5-13, యెషయా 36,37 అధ్యాయములు: సాతాను సవాళ్ళను ఎలా తిప్పి కొట్టాలో అది పరమతండ్రి బిడ్డలకు తెలుసు. కీర్తనలు 119:98-100. సాతాను సేవకులు పరమతండ్రి సేవకుల్లా వేషం వేసి జ్ఞానంతో ఉప్పొంగుతారు. కాని పరమతండ్రి సేవకులు వివేకంతో వాళ్ళను జయిస్తారు. నేనెప్పుడూ చిన్న చిన్న బోధకులతో వివాదపడను. అది నా పరిచర్య కాదు. ఆ మిషన్ హెడ్ ఆఫీసు చెన్నైలో ఉంది. నాకు వాళ్ళ పత్రిక **"Voice of Pentecost"** వస్తూ ఉంటుంది. అక్టోబర్ 29 సాయంత్రం 7:30-7:49 గం॥ల సమయంలో వాళ్ళ ఆఫీసుకు ఫోన్ చేసాను. "044-2279-0079" ఒక సిస్టర్ ఫోన్ ఎత్తింది. "మీరు బోధించేది ఆది అపోస్తలుల బోధ కాదు, వారి బోధకూ, మీ బోధకూ అసలు సంబంధం లేదు." ఏమంటారు? అని అడిగాను. విషయం ఏమిటి అని అడిగింది. మీరు బోధిస్తున్న పేరు **Jesus Christ,** అపోస్తలులు బోధించలేదన్నాను. ఆయన ఒరిజినల్ పేరు **"యషువ మెస్సీయ"** అన్నాను. అవును నాకు తెలుసు అంది. మరి ఎందుకు ఆ నామమును మీరు మీ పుస్తకాలలోగాని, పత్రికలలోగాని, ప్రసంగాలలో గాని తెలియపర్చరు? అని అడిగితే, మా హెడ్స్‌తో మాట్లాడు బ్రదర్ అంది. నీకు హెడ్ యషువ మెస్సీయయా?లేక నీ మిషన్ నడిపించే కమిటీవారా? అని అడిగితే: నీతో మాట్లాడడం నాకు ఇష్టంలేదు అని ఫోన్ పెట్టేసింది. నిజం తెలుసు కాని చెప్పరు. పరిశుద్ధాత్మ పొందామని చెపుతూ సర్వమూ వదిలేసి వచ్చి ఊడబొడుస్తున్న సేవ ఇదేనా? నిజాన్ని నిజమని చెప్పలేని వీరు చేసే సేవ ఏమిటి? దేనికి ఈ వేషధారణ? దేనికోసం వీరు సర్వమూ వదిలి వచ్చింది? దేనికోసం వీరు ప్రజలను మోసం చేస్తున్నది? భార్య, పిల్లలు, సంసారం ఉన్నవారికి సమస్యలు ఉంటాయి. బ్రతుకుతెరువు పడిపోతాదేమో అని భయపడి చెప్పలేకపోవచ్చునేమో? మరి వీరికేమి భయము? అందరినీ వదిలి ఎందుకు వచ్చినట్లు? సత్యము చేప్పే వారిని చంపడానికా? లేక చంపుతామని బెదిరించడానికా? సహోదరుడా! దానియేలూ! మలికిపురం వచ్చి చంపేస్తావా? లేక నీవున్న రాజమండ్రి ఫెయిత్ హోమ్‌కి నన్ను రమ్మంటావా? నీవు మనుష్యులను చంపాలనుకున్నప్పుడు పాస్టర్‌గా పనిచేయడం ఎందుకు? అందుకేనయ్యా! పాస్టర్లను ఎవ్వరినీ నమ్మవద్దని అంటున్నాను. ఈ 25 సం॥రాల సేవా అనుభవంలో నీలాంటి పాస్టర్లను చాలామందిని చూసాను. చావడానికి నేను రెడీ (అ॥కార్య 21:13), చంపడానికి నీవు రెడీయేనా? నీవు చూపించే వాక్యంలో "ప్రాణమును సహా ద్వేషింపకుంటే" లూకా 14:25-26 ఆయన శిష్యులము కాము అని ఉంది. అందరినీ ద్వేషించేసిన నీవు, మరి నీ ప్రాణాన్ని ఎప్పుడు ద్వేషిస్తావు? నీ సాతాను సంస్థను ఎప్పుడు ద్వేషిస్తావు? నీకు హెడ్ ఎవరు? నిన్ను ఎవరు పిలిచారు? మిషనా? పరమతండ్రా? నీవు ఎవరికి సేవకుడవు? ఒక్కసారి నీ మనస్సాక్షితో ఆలోచించు. నీవు ఎవరి సేవ చేస్తున్నావు? నీవు చేసేది ఆది అపోస్తలుల సేవమాత్రం కాదు. నీకు అసలు సత్యమే తెలియదు, సర్వసత్యం ఎప్పుడు తెలుసుకుంటావు? **నీవు చెప్పేది సత్యమైతే నేను చెప్పేది అబద్ధమే. నేను చెప్పేది సత్యమైతే నీవు చెప్పేది అబద్ధమే.** రెండు సత్యాలు ఎప్పుడూ వివాదపడవు, పోట్లాడవు, వ్యతిరేకత కనుపర్చవు. గనుక నీవు చేస్తున్నది ఏ సువార్త? ఎవరి సువార్త? సువార్త చేయడానికి సంస్థ/మిషను అండ లేకపోతే చేయలేవా? సంస్థలోగాని/మిషనులోగాని ఉన్న వారు వాటికి బానిసలు:**(Mission Slaves)**: వాక్యము, పరిశుద్ధాత్మ ఉన్నవారు మాత్రమే స్వతంత్రులు. యోహాను 8:32, 2.కొరింథీ3:17, సంస్థలో ఉన్న నీవు ఎలా స్వతంత్రుడవు? మిషను బానిసలకు స్వతంత్రత ఎక్కడుంటుంది? వాక్యం తెలియని వారిని నీవు మోసగించగలవేమో గాని వాక్యమెరిగిన మమ్ములను మోసపుచ్చలేవు. నేను రెండు సంస్థల్లో కూలిబోధకునిగా పనిచేసాను. సంస్థలు, వాటి నాటకాలు నేనెరుగనివి కావు. సంస్థలు బ్రతకలేని వారికి, అబద్ధికులకు జీవనోపాధిని కల్పించగలవేమో గాని పరలోకరాజ్యం మాత్రం యివ్వవు, యివ్వలేవు అని వాక్యం ఋజువుపరుస్తుంది. న్యాయాధి 17,18 అధ్యాయాలు చదువు.

యెహెజ్కేలుకి అందమైన భార్యను ఇచ్చాడు.
యిర్మియాను పెండ్లి చేసుకోవద్దన్నాడు.
యెషయాకు భార్యను, పిల్లలను ఇచ్చాడు.
హోషేయకు వ్యభిచారిని భార్యగా ఇచ్చాడు.

ఈ నలుగురిలో పెండ్లికాని యిర్మీయాయే గొప్పవాడనుకుంటే యెహెజ్కేలు, యెషయా, హోషేయ ప్రవక్తలు కారా? పరమతండ్రి వారిని పిలువలేదా? వారికి పరిచర్య ఇవ్వలేదా? క్రొత్తనిబంధనలో పేతురుగారికి భార్య లేదా? (1కొరింథీ 9:5) సౌలుకి భార్య లేనంత మాత్రాన (సౌలు యూదయ మతంలో ఉన్నప్పుడు సన్హెద్రిన్ సభలో ఆయన ఒక సభ్యుడు. సన్హెద్రిన్ సభలో సభ్యుడైన ప్రతీవ్యక్తి భార్యను కలిగి ఉంటాడు. కనుక సౌలు పెండ్లి అయిన వాడే) పేతురు కంటే సౌలు గొప్పవాడా? లేక సౌలే సేవకుడు పేతురు కాడా? వాక్యము తెలియని వారిని నీవు మోసగించగలవేమో గాని మమ్ములను కాదు. ఆఖరికి మీ "ది పెంతెకోస్తు మిషన్" సంఘ స్థాపకుడైన పాస్టర్ పాల్ కూడా భార్యను, ఐదుగురు బిడ్డలను కలిగిన వ్యక్తి అనే సంగతి మీరు మర్చిపోకండి. 25 సం॥రాల సేవా అనుభవంలో చాలా మంది పాస్టర్ల మోసాలను నేను చవిచూసాను, గమనించాను. అసలు పాస్టర్ అంటేనే మోసమా? అనే అనుమానం వచ్చింది నాకు. అందుకే నేను ఏ పాస్టర్లను నమ్మను. యషువ మెస్సీయయే నా పాస్టర్.

25 సం॥రాల క్రిందట ఏజెన్సీలో ఒక మోసగాడైన పాస్టర్ చాలా కుయుక్తిగా నన్ను మోసగించాడు. ఏ ప్రదేశంలో ఆ మోసగాడు నన్ను మోసగించాడో, అక్కడే సువార్త ప్రకటించాలనే పట్టుదల నాకు కలిగింది. ఫరోయొక్క కఠినత్వానికి మోషే బలహీనపడలేదు గాని దినదినం పరమతండ్రి వాక్కుతో పుంజుకొని ఫరో లొంగేవరకూ పట్టుదల వీడకుండా, కాలిడెక్క వదలకుండా ఐగుప్తునుండి తన ప్రజలను విడిపించాడు. అదే పట్టుదల (నిర్గమ 10:3) కలిగిన వ్యక్తిని నేను. డినామినేషన్స్/మిషన్స్ బానిసత్వంలో మ్రగ్గిపోతున్న విశ్వాసులనందరినీ స్వతంత్రులనుగా చేయుటయే పరమతండ్రి మాకిచ్చిన పరిచర్య. ఎందరో విశ్వాసులు మీ చెరసాలల్లో(డినామినేషన్/మిషను బంధకాల్లో) బందీలయ్యి నరకానికి సిద్దమవుతున్నారు. ప్రతీ మిషన్ యొక్క బానిసత్వపు కాడిని (యెషయా 58:6) విరగగొట్టి, యషువ మెస్సీయ కాడి (మత్తయి 11:29) యొద్దకు నడిపించుటయే మా పరిచర్య.

భీమవరంలో ఒక పాస్టరు నా పీక నులిమి రక్తం బయటకు తీసాడు. అది చూసిన మన్నా ప్రెసిడెంట్ స్పర్జన్‌రాజుగారు చాలా కంగారుపడి, గొడవ అవ్వకుండా ఆపారు. పరిశుద్ధాత్మ పొందామని చెప్పిన ఆ పాస్టర్ చేసిన పని అది. దురాత్మతో నింపబడి, పరిశుద్ధాత్మ పొందామంటూ ప్రజలను మభ్యపరుస్తూ వేషదారుల్లా నటిస్తున్న పాస్టర్లు వ్రాస్తున్న వ్రాతలు, ఉత్తరాలు, చేస్తున్న ప్రసంగాలు, ఫోన్లు, నేనెరుగనివి కావు. డినామినేషన్ పాస్టర్లు ద్రాక్షతోట గుత్తకాపుల్లా(మత్తయి 21:33-46) ఎదుటి సువార్తికులనుగాని,బోధకులనుగాని, వారి దరికి రానివ్వకుండా: ఎదుటి వారిని అబద్ద బోధకులంటూ వారిని గుడ్డిగా నమ్మిన విశ్వాసులను అడ్డంగా మోసం చేస్తున్నారు. మీలాంటి

**నా ప్రజలు త్రోవ తప్పిన గొఱ్ఱెలుగా ఉన్నారు. వారి కాపరులు కొండలమీదికి వారిని తోలుకొని పోయి వారిని త్రోవ తప్పించిరి. జనులు కొండ కొండకు వెళ్ళుచూ తాము దిగవలసిన చోటు మరచిపోయిరి యిర్మియా 50:6**

**జీతగాడు గొఱ్ఱెల కాపరి కాడు. గనుక గొఱ్ఱెలు తనవి కానందున తోడేలు వచ్చుట చూచి గొఱ్ఱెలను విడిచిపెట్టి పారిపోవును. తోడేలు ఆ గొఱ్ఱెలను పట్టి చెదరగొట్టును. జీతగాడు జీతగాడే గనుక గొఱ్ఱెలను గూర్చి లక్ష్యము చేయక పారిపోవును యోహాను 10:12**

**పెద్దలును ఘనులును తల; కల్లలాడు ప్రవక్తలు తోక. ఈ జనుల నాయకులు త్రోవ తప్పించువారు. వారిని వెంబడించువారు వారిచేత మ్రింగివేయబడుదురు. యెషయా 9:15,16**

వారిని గూర్చే మత్తయి 23:29-36లో చెప్పబడినది. మిషను పాస్టర్లైన మీరంతా చేసేపని అదేగదా! మీ సంఘాల దగ్గరకు ఎవరినీ రానివ్వరు గదా! మత్తయి 21:33-41. అందుకే నిజమైన విశ్వాసులు మిమ్ములనందరినీ వదిలి ప్రియుడ్ని వెతుకుతున్నారు. అలా ప్రియుడ్ని వెతికే విశ్వాసులను మీరు కొడతారని లేఖనాల్లో వ్రాయబడేవుంది.(ప॥గీ 5:7) విశ్వాసుల వస్త్రాలను దొంగిలించడం, గాయపరచడం ఇదే కదా పాస్టర్లు చేసిన, చేస్తున్న, చేయబోయే పనులు. అసలు పాస్టర్లనందరినీ వదిలి సత్యమును వెంబడించేవారికే పరమతండ్రి దొరుకుతాడు. (పరమ 3:1-4). యషువ మెస్సీయ కంటే ముందు దొంగలు, దోచుకునేవారు వెళ్ళారట.(యోహాను 10:7,8) గనుక విశ్వాసులను మోసగిస్తున్న పాస్టర్లే దొంగలు. మీకు నిజం తెలిసినా చెప్పరు. **"యషువ మెస్సీయ"** అనేది ఆయన నిజమైన పేరు అనే సంగతి డినామినేషన్/మిషన్ బోధకులకు తెలియదా? టి.విలో బోధించేవారికి తెలియదా? టి.వి బోధకులందరికీ ఈ మెయిల్ ద్వారా సత్యాన్ని ప్రకటించాం. చదువుతారు, సైలెంట్‌గా ఉంటారు. సమాధానం చెప్పరు. సత్యాన్ని ఒప్పుకోరు. మరి దేనికొరకు ఈ బోధకులందరూ చేసే సువార్త? సత్యమును ఎందుకు చెప్పడం లేదు? కీర్తనలు 58:1-5., మీకు మీ సంస్థ రూల్సు ఎక్కువ గాని సత్యమనేది కాదు. మీరు సత్యము చెబితే మీ సంస్థ పడిపోతాది, దాని పునాదులు కూలిపోతాయి. అందుకే మీరు నిజం చెప్పరు. సంసారం కలిగిన నేనైనా నిజం చెప్తున్నాను కాని సర్వమూ వదిలిపెట్టివచ్చిన నీవు సత్యం చెప్పలేకపోతున్నావు. సాతాను నీ సంస్థ/మిషను ద్వారా నీ నోరు నొక్కేసింది. నీకు నిజం తెలిసినా నీవు మాట్లాడలేవు. ధైర్యంగా అన్ని సంఘాలకు సత్యం ప్రకటించలేవు. కేవలం నూతిలో కప్పలా నీ మిషనులో తప్ప నీవు ఎవరికీ దైవదాసుడవుగా కనిపించలేవు. నీ సంస్థ/నీ మిషను నిన్ను అలా బంధించింది. నేడైనా నీవు కళ్ళు తెరుచుకుంటే మంచిది.

విశ్వసించినవారందరును ఏకహృదయమును ఏకాత్మయు గలవారై యుండిరి. అ॥కార్య 4:32 చెప్తుంటే, ఇప్పుడేంటి ఇన్ని డినామినేషన్లు? ఇన్ని మిషన్లు? ఇవన్నీ మొదటి శతాబ్దంలో ఉన్నాయా? అపోస్తలుల మాదిరి యషువ మెస్సీయ మాదిరిగా జీవించడం మానేసి ఈ మిషను సోది ఏమిటి? డినామినేషన్ రూల్సు ముఖ్యమా? బైబిల్ వాక్యము ముఖ్యమా?ఒక మిషన్‌కి సంబంధించిన పత్రిక ఇంకొక మిషన్ వారు చదవకూడదా? ఒక మిషన్ బోధకుడు ఇంకో మిషన్‌లో బోధించకూడదా? మరి ఎన్నో సంఘాలకు వ్రాసిన పత్రికలు(ఉదా: క్రొత్తనిబంధనలోని పత్రికలు) అన్ని సంఘాలవారు ఎందుకు చదువుతున్నారు? అపోస్తలులందరూ, కొరింథీయులకు,గలతీయులకు, ఎఫెసీయులకు అంటూ వ్రాసారే గాని ఇండియా వారికి అని గాని ప్రపంచంలో ఉన్న అన్ని డినామినేషన్స్/మిషన్స్ వారికి అని వ్రాయలేదే? ఆ పత్రికలు మాత్రం ప్రతీ డినామినేషన్/మిషన్ వారు స్వార్ధానికి వాడుకుంటూ భక్తుల్లా నటిస్తున్నారే? ఇదంతా పాస్టర్లు ఆడుతున్న నాటకం కాదనగలరా? అసలు ఏ డినామినేషన్/మిషన్ పాస్టర్లనూ నమ్మకూడదు. వాక్యం ఏమి చెప్తుందో అది నమ్మిన వారు మాత్రమే పరలోకం వెళతారు. యషువ మెస్సీయ మాటలు, అపోస్తలుల పునాది ముందు తెలుసుకోవాలి. అప్పుడే ప్రజలు పరలోకం వెళతారు. అది నేను తెలుసుకున్నాను గనుకనే ధైర్యంగా అన్ని డినామినేషన్స్ వారికి బోధిస్తున్నాను. దురభిప్రాయముతోగాని, దురుద్దేశముతో గాని వ్యక్తిగతపగలతో గాని నేను వాక్యాన్ని బోధించుటలేదు. మోమాటం, ముఖస్తుతి(మత్తయి 22:16, యాకోబు 2:1, యోబు 32:21,22) లేకుండా యషువమెస్సీయవలెను, అపోస్తులులవలెను బోధించుటే నా ముఖ్య కర్తవ్యము. అందుకే మతశాఖల పాస్టర్లను నమ్మవద్దంటున్నాను.

పాస్టర్ల గూర్చి బైబిలేమి చెప్తుందో ఈ లిస్ట్ చదవండి. మీకే తెలుస్తుంది.

ఏదేను తోటలోని అబద్ధ పాస్టరు.................................. ఆది 3:1-7
ఎలోహీం పిలుపు లేకుండా వచ్చే పాస్టర్లు.................................. యిర్మియా 14:14
ప్రవచనములు చెపుతూ మోసపుచ్చే పాస్టర్లు.................................. యిర్మియా 20:6
అబద్ధములను నమ్మింపజేయు పాస్టర్లు.................................. యిర్మియా 28:15
త్రాగుబోతు పాస్టర్లు.................................. మీకా 2:11
వ్యభిచార పాస్టర్లు.................................. 1సమూ 2:22
పెడితే పెళ్లి లేకపోతే దినం కోరే పాస్టర్లు.................................. మీకా 3:5
లంచగొండి పాస్టర్లు.................................. మీకా 3:11
మోసపు కోరికలు తీర్చుకొనే పాస్టర్లు.................................. యూదా 1:4
బందిపోటు దొంగల్లాంటి పాస్టర్లు.................................. హోషేయ 6:9
నరహత్యలు చేయు పాస్టర్లు.................................. హోషేయ 6:9
కామాతురత జరిగించు పాస్టర్లు.................................. హోషేయ 6:9
వ్యర్థమైన మాటలు పలుకు పాస్టర్లు.................................. మీకా 2:11
సంస్థల్లో కూలికి బోధించు పాస్టర్లు.................................. మీకా 3:11
ద్రవ్యము కొరకు సోదేచెప్పు పాస్టర్లు.................................. మీకా 3:11
మంచి తెలిసినా చెడుమాత్రమే చేసే పాస్టర్లు.................................. మీకా 3:1,2
గప్పాలు కొట్టు పాస్టర్లు.................................. జెఫన్యా 3:4
గర్జించే సింహము, భక్షించు తోడేళ్ళలాంటి పాస్టర్లు.................................. జెఫన్యా 3:3
ధర్మశాస్త్రమును నిరాకరించు పాస్టర్లు.................................. జెఫన్యా 3:4
విశ్వాసఘాతకులైన పాస్టర్లు.................................. జెఫన్యా 3:4
ప్రతిష్ఠిత వస్తువులను అపవిత్రపరచు పాస్టర్లు.................................. జెఫన్యా 3:4
బట్టలకు తిండికి ఆశపడు పాస్టర్లు.................................. న్యాయాధి 17:10
జీతానికి మాత్రమే సేవచేయు పాస్టర్లు.................................. న్యాయాధి 18:4
డినామినేషన్ పరిధిలోనే జీవించు పాస్టర్లు.................................. న్యాయాధి 18:19
దేవుడికోసం అడుక్కుని వాళ్ళకోసం ఉంచుకునే పాస్టర్లు.................................. న్యాయాధి 8:24-27
సత్యసంబంధులపై చాడీలు మోసే పాస్టర్లు.................................. 1సమూ 22:7-9
ద్రాక్షతోటలను చెరుపు గుంటనక్క పాస్టర్లు.................................. ప॥గీ 2:15
బోధను కాపీచేసి బోధించే పాస్టర్లు.................................. యిర్మియా 23:30
పిత్రుపారంపర్యంగా వచ్చిన పాస్టర్లు.................................. న్యాయాధి 8:22
గచ్చు పూత పూసే పాస్టర్లు.................................. యెహెజ్కేలు 13:10
నన్నే పిలిచాడు,నేనే నాయకుడ్ని అనే పాస్టర్లు.................................. యిర్మియా 29:24-32
గాయాలను పైపైన కట్టే పాస్టర్లు.................................. యిర్మియా 8:11
అబద్ధ ప్రవచనాలు చెప్పే పాస్టర్లు.................................. యిర్మియా 14:13
ధర్మశాస్త్రం లేదు, కొట్టివేయబడింది అనే దొంగ పాస్టర్లు.................................. యెహెజ్కేలు 22:26
విశ్రాంతి దినమును ఆచరింపని దొంగ పాస్టర్లు.................................. యెహెజ్కేలు 22:26
పాపపు గూడులు కట్టే పాస్టర్లు.................................. హోషేయ 8:11
డబ్బు కోసం నీతిమంతులను అమ్ముకునే పాస్టర్లు.................................. ఆమోసు 2:6
బలవంతంగా కానుకలు/దశమభాగము లాక్కునే పాస్టర్లు.................................. 1సమూ 2:12-17
మంచివన్నీ దోచుకుని వాళ్ళ స్వార్ధానికి ఉంచుకునే పాస్టర్లు.................................. 1సమూ 8:14,16
విశ్వాసుల మగపిల్లలను వాళ్ళవాహనాలకొరకు ఉపయోగించుకునే పాస్టర్లు.................................. 1సమూ 8:11
విశ్వాసుల ఆడపిల్లల్ని వంటలకు ఉపయోగించుకునే పాస్టర్లు.................................. 1సమూ 8:13
మంచి మంచి కానుకలు/దశమభాగములను లాక్కునే పాస్టర్లు.................................. 1సమూ 8:16
విశ్వాసుల పిల్లలను దాసులను/బానిసలనుగా చేసుకునే పాస్టర్లు.................................. 1సమూ 8:17
క్రొవ్విన గొఱ్ఱెలను తిని బక్కవాటిని మేపని పాస్టర్లు.................................. యెహె 34:3
సంస్థల్లో దూరి కూలికి బోధించే కూలి పాస్టర్లు.................................. మీకా 3:11
పొరుగు వారి భార్యలను చూసి సకిలించే పాస్టర్లు.................................. యిర్మీయా 5:8,29:22
దొంగ ప్రవచనాలు చెప్పే సోదెగత్తె పాస్టర్లు.................................. యెహెజ్కేలు 13:17-19-23
పరమతండ్రి పంపకపోయినా పరుగెత్తుకొని వచ్చే పాస్టర్లు.................................. యెహెజ్కేలు 13:6,7
మందిరాలకు వచ్చే స్త్రీలను వ్యభిచరించే పాస్టర్లు.................................. 1సమూ 2:22
మెస్సేజీలు దొంగిలించి ప్రసంగించే పాస్టర్లు.................................. యిర్మియా 23:30
కలగన్నాను, కలగన్నాను అంటూ మోసగించే పాస్టర్లు.................................. యిర్మియా 23:25
యావెపై తిరుగుబాటు చేయించే పాస్టర్లు.................................. యిర్మియా 29:22
లేఖనాలకు తప్పుడు అర్థాలు చెప్పే పాస్టర్లు.................................. యిర్మియా 8:8
శాంతి, శాంతి అంటూ దొంగ మాటలు చెప్పే పాస్టర్లు.................................. యిర్మియా 8:11
ఉంపుడు పాస్టర్లు.................................. 2రాజులు 3:13
విశ్వాసులకు ఎంతో ఇష్టంగా ఉన్న చెడు పాస్టర్లు.................................. యెషయా 29:10
హెడ్స్‌గా పిలవబడుతున్న గుడ్డి పాస్టర్లు.................................. యెషయా 29:10
గాఢనిద్రాత్మ కలిగిన నిద్రపోతు పాస్టర్లు.................................. యెషయా 29:10
త్రోవతప్పించు దొంగ పాస్టర్లు.................................. యెషయా 9:16
విశ్వాసులను మ్రింగివేసే మోసకరమైన పాస్టర్లు.................................. యెషయా 9:16
పొట్టకూటికొరకు సంస్థలకు లోబడిన పాస్టర్లు.................................. వి॥వాక్య 5:6
పాస్టర్లు కాని పాస్టర్లు.................................. 1రాజులు 12:31
కేవలం డబ్బుకి మెస్సీయను అమ్మివేసే పాస్టర్లు.................................. మార్కు 14:11
పరమతండ్రి బోధకులను తమ సంఘాలకు రానివ్వని పాస్టర్లు.................................. 3యోహాను 9,10
ఎదుటి వారిని తమ సంఘాలకు రానివ్వని పాస్టర్లు.................................. మత్తయి 21:34-45
విశ్వాసులను వేరే సంఘాలకు వెళ్ళనివ్వని పాస్టర్లు.................................. లూకా 13:14,15
నిజమైన సేవకులను పారదోలే పాస్టర్లు.................................. మత్తయి 23:34-36
సత్యసంబంధులైన బోధకులపై నిందలు వేసే పాస్టర్లు.................................. అ॥కార్య 6:11-15
వాళ్ళసంస్థ గూర్చే గొప్ప చెప్పుకునే పాస్టర్లు.................................. 1రాజులు 12:26-30
ఎలుమ లాంటి పాస్టర్లు.................................. అ॥కార్య 13:8
రక్తసంబంధ పాస్టర్లు(కులగజ్జి పాస్టర్లు).................................. న్యాయాధి 9:1-4
కోరుకున్న పాస్టర్లు.................................. 1సమూ 8:19,20
దూడయాజకులైన పాస్టర్లు.................................. 2దిన 11:14,15
అబద్ధపు పాస్టర్లు.................................. యిర్మియా 5:30,31
అనుకూల బోధకులైన పాస్టర్లు.................................. 2తిమోతి 4:3
ప్రవచనములు చెప్పే అక్రమ పాస్టర్లు.................................. మత్తయి 7:22,23
దయ్యాలను వెళ్ళగొట్టే అక్రమ పాస్టర్లు.................................. మత్తయి 7:22,23
అనేకమైన అద్భుతములు చేసే అక్రమ పాస్టర్లు.................................. మత్తయి 7:22,23
పారంపర్యాచారము నిమిత్తము ఎలోహీం వాక్యమును నిరర్థకం చేసే పాస్టర్లు.................................. మత్తయి 15:6
గొఱ్ఱెల చర్మము ధరించిన క్రూరమైన తోడేళ్ళలాంటి పాస్టర్లు.................................. మత్తయి 7:15
పారంపర్యాచారమునకు ప్రాముఖ్యతనిచ్చే పాస్టర్లు.................................. మత్తయి 15:2
మనుష్యులు కల్పించిన పద్ధతులను దైవోపదేశములని బోధించే పాస్టర్లు.................................. మత్తయి 15:9
మనుష్యులు కల్పించిన పద్ధతుల ద్వారా వ్యర్థమైన ఆరాధన చేసే పాస్టర్లు.................................. మత్తయి 15:9
పరలోకద్వారములను మూసే పాస్టర్లు.................................. మత్తయి 23:14
పరలోకరాజ్యములో ప్రవేశించని పాస్టర్లు.................................. మత్తయి 23:14
పరలోకరాజ్యంలో ప్రవేశించు విశ్వాసులను నరకానికి త్రోసే పాస్టర్లు.................................. మత్తయి 23:14
అంధులైన పాస్టర్లు.................................. మత్తయి 23:14
అంతరంగములో దోపుతోను, అజితేంద్రియత్వముతోను నిండియున్న పాస్టర్లు.................................. మత్తయి 23:25
సున్నము కొట్టిన సమాధులలాంటి కల్మషముతో నిండియున్న పాస్టర్లు.................................. మత్తయి 23:27
సమాధులను శృంగారించె(సమాధుల పండుగ చేసే)పాస్టర్లు.................................. మత్తయి 23:29
పరమతండ్రి పంపించే ప్రవక్తలను చంపే పాస్టర్లు.................................. మత్తయి 23:34
పరమతండ్రి పంపించే జ్ఞానులను కొట్టే పాస్టర్లు.................................. మత్తయి 23:34
పలువురిని మోసం చేసే అబద్దపు పాస్టర్లు.................................. మత్తయి 24:11
నేనే క్రీస్తునని చెప్పి అనేకులను మోసగించే పాస్టర్లు.................................. మత్తయి 24:5
గొప్ప సూచకక్రియల ద్వారా ఏర్పరచబడిన వారిని సహితము మోసగించే పాస్టర్లు.................................. మత్తయి 24:24
మహాత్కార్యముల ద్వారా విశ్వాసులను మోసగించే పాస్టర్లు.................................. మత్తయి 24:24
అబద్దపు పాస్టర్లను పొగిడే పాస్టర్లు.................................. లూకా 6:26
అబద్దాలు బోధించి పొగడబడె పాస్టర్లు.................................. లూకా 6:26
నరకానికి త్రోయబడే పాస్టర్లు.................................. లూకా 13:28
గారడీలు చేసే బర్‌యేసు లాంటి పాస్టర్లు.................................. అ॥కార్య 13:6
అపోస్తలులు వేషము ధరించిన పాస్టర్లు.................................. 2కొరింథీ 11:13
దొంగలను, కపటత్వము గల పాస్టర్లు.................................. గలతీ 2:4
అపవిత్రాత్మల ద్వారా నడిపింపబడే పాస్టర్లు.................................. ప్రకటన 16:13
అగ్నిగుండములో త్రోయబడే అబద్దపు పాస్టర్లు.................................. ప్రకటన 19:20, 20:10
ఇహలోకమును స్నేహించి వేరైపోయే పాస్టర్లు.................................. 2తిమోతి 4:10
పరమతండ్రి సేవకులకు కీడుచేసే పాస్టర్లు.................................. 2తిమోతి 4:14
విశ్వాసవిషయమై చెడిపోయిన పాస్టర్లు.................................. 1తిమోతి 1:19,20
లాభము ఆశించి సేవచేసే పాస్టర్లు.................................. 1తిమోతి 5:5
నాశనకరమగు భిన్నాభిప్రాయములు రహస్యముగా బోధించు పాస్టర్లు.................................. 2పేతురు 2:1
పోకిరి చేష్టలు చేసే పాస్టర్లు.................................. 2పేతురు 2:2
కల్పనా కథలు చెప్పే పాస్టర్లు.................................. 2పేతురు 2:3
విశ్వాసుల ద్వారా లాభము సంపాదించే పాస్టర్లు.................................. 2పేతురు 2:3
లేఖనముల పరిశోధనలని చెప్పి లేఖనములోని సత్యమును అంగీకరించని పాస్టర్లు.................................. యోహాను 5:39
ప్రవక్తలను అభిమానిస్తూ ప్రవక్తలు చెప్పిన వాటిని అంగీకరించని పాస్టర్లు.................................. యోహాను 5:45
కేవలం ప్రవక్తలమీద ఆధారపడి పరమతండ్రి వాక్యాన్ని వదిలేసే పాస్టర్లు.................................. యోహాను 5:45
పరమతండ్రి పంపిన అపోస్తలులను హింసించే పాస్టర్లు.................................. లూకా 11:49,50
మోయశక్యం కాని బరువులను విశ్వాసులమీద మోపే పాస్టర్లు.................................. లూకా 11:46
పరమతండ్రిని వెంబడించుట కంటే ధనానికే ప్రాముఖ్యతనిచ్చే పాస్టర్లు.................................. లూకా 18:22,23
పిలువబడినవారమని చెప్పుకొని నరకానికి వెళ్ళే పాస్టర్లు.................................. లూకా 14:24
సత్యసంబంధులను వాక్యంతో ఎదిరించేశక్తి లేక గాయపరచి చంపే పాస్టర్లు.................................. అ॥కార్య 6:8-10
దయ్యాల ద్వారా తన్నులు తినే పాస్టర్లు.................................. అ॥కార్య 16:15,16
పరమతండ్రి సేవకులను చంపుటకు అన్నపానములు మానేసే పాస్టర్లు.................................. అ॥కార్య 23:12,21
దుర్నీతిచేత సత్యమును అడ్డగించే పాస్టర్లు.................................. రోమా 1:15
పునరుత్థానమును, దూతలను, ఆత్మలను నమ్మని పాస్టర్లు.................................. అ॥కార్య 23:8
సత్యవాక్యం చెపుతుంటే మారిపోతామన్న భయంతో బిజీగా ఉన్నామనే పాస్టర్లు.................................. అ॥కార్య 24:25
సత్యమును అంగీకరించు విశ్వాసులను వారి సంఘాలనుండి వెలివేసే పాస్టర్లు.................................. యోహాను 9:35
సత్యమును అంగీకరించే వారిని చంపడానికి సిద్ధపడే పాస్టర్లు.................................. యోహాను 12:10,11
అనుకూల బోధ చేసే పాస్టర్లు.................................. 2తిమోతి 4:3
దయ్యపు బోధతో వివాహాన్ని నిషేధించుచూ తిరిగే పాస్టర్లు.................................. 1తిమోతి 4:1-3
దయ్యపు ఆత్మ కలిగి పేర్లుపెట్టి పిలిచే పాస్టర్లు .................................. అ॥కార్య 16:17, 19:15
యావె, యషువ మెస్సీయ నామమును నిర్లక్ష్యపెట్టు పాస్టర్లు.................................. మలాకీ 1:6
పునరుత్థానము గతించెనని చెప్పే పాస్టర్లు.................................. 2తిమోతి 2:17,18
సత్యము విషయము తప్పిపోయి కొందరి విశ్వాసమును చెరుపు పాస్టర్లు.................................. 2తిమోతి 2:17,18
పైకి భక్తిగల వారివలె ఉండే పాస్టర్లు.................................. 2తిమోతి 3:5
దురాశల చేత నడిపింపబడే పాస్టర్లు.................................. 2తిమోతి 3:5
అవివేక స్త్రీలను చెరపట్టుకొనిపోయే పాస్టర్లు.................................. 2తిమోతి 3:7
చెడిపోయిన మనస్సుగల పాస్టర్లు.................................. 2తిమోతి 3:8
విశ్వాసవిషయమై భ్రష్టులై సత్యమును ఎదిరించే పాస్టర్లు.................................. 2తిమోతి 3:8
సున్నతి పొందితేనే గాని రక్షణ పొందలేమని చెప్పే పాస్టర్లు.................................. అ॥కార్య 15:1
లేఖనములకు తప్పుడు భావములు చెప్పి సమాజముగా కూడుట మానేసే పాస్టర్లు.................................. హెబ్రీ 10:24
తమకు తెలియని విషయములను గూర్చి దూషించే పాస్టర్లు.................................. 2పేతురు 2:12
తమ భోగములయందు సుఖించు పాస్టర్లు.................................. 2పేతురు 2:13
పాపమును మానలేని కన్నులుగల పాస్టర్లు.................................. 2పేతురు 2:14
దుర్నీతివలన కలుగు బహుమానమును ప్రేమించే పాస్టర్లు.................................. 2పేతురు 2:16
వ్యర్థమైన డంబపు మాటలు పలుకు పాస్టర్లు.................................. 2పేతురు 2:18
తప్పుడు మార్గమునుండి తప్పించుకొనిన వారిని పోకిరి చేష్టలచేత మరలుకొల్పే పాస్టర్లు.................................. 2పేతురు 2:8
భ్రష్టత్వమునకు దాసులై ఉండి స్వాతంత్ర్యము ఇత్తునని చెప్పే పాస్టర్లు.................................. 2పేతురు 2:19
ఆయన నెరిగియున్నామని చెప్పి ఆజ్ఞలు పాటించని అబద్ధికులైన పాస్టర్లు.................................. 1యోహాను 2:4
యషువను మెస్సీయగా అంగీకరించని అబద్ధికులైన పాస్టర్లు.................................. 1యోహాను 2:22
మెస్సీయ బోధయందు నిలిచియుండని పాస్టర్లు.................................. 2యోహాను 1:9
ఎలోహీం కృపను దుర్వినియోగపరచు పాస్టర్లు.................................. యూదా 1:4
వివేకశూన్యులును మృగాలలాంటి పాస్టర్లు.................................. యూదా 1:10

మార్గముతప్పి తిరుగుచుక్కలుగా ఉన్న పాస్టర్లు.............. యూదా 1:15
ప్రకృతి సంబంధులు, ఆత్మలేనివారు, భేదములు కలుగజేయు పాస్టర్లు.............. యూదా 1:18
విగ్రహములకు బలిఇచ్చిన వాటిని తినవచ్చుననే పాస్టర్లు.............. ప్రకటన 2:20
పవిత్ర–అపవిత్ర ఆహార భేదములను నెరుగని పాస్టర్లు.............. ప్రకటన 2:20
సంస్థలలోని డబ్బు ద్వారా ధనికులైన పాస్టర్లు.............. ప్రకటన 18:3
అసహ్యమైన దానిని అబద్ధమైనదానిని జరిగించు పాస్టర్లు.............. ప్రకటన 21:27
లేఖనములలో ఉన్నవాటిని అనుసరించక, లేనివాటిని అనుసరించే పాస్టర్లు........ ప్రకటన 22:18,19
డబ్బు తీసుకొని అబద్దాలు బోధిస్తున్న పాస్టర్లు.............. మత్తయి 28:15
తన పిల్లలను స్వాధీనపరచుకోలేని పాస్టర్లు.............. 1సమూ 2:12
పొరుగువారిని ప్రేమించని పాస్టర్లు.............. లూకా 10:30–32
పేరుకు పెద్దబోధకులుగా ఆత్మీయ మర్మాలు తెలియని పాస్టర్లు.............. యోహాను 3:10
ముఖాముఖిగా వచ్చి సత్యాన్ని ఎదిరించలేరు గాని బయటకు వెళ్ళి నేరములు మోపే
పాస్టర్లు.............. యోహాను 3:10, 10:20
పరమతండ్రిచేత శిక్షింపబడే మేకలవంటి పాస్టర్లు.............. జెకర్యా 1:2
మూగకుక్కలలాంటి పాస్టర్లు.............. యెషయా 56:10
నిద్రాసక్తిగల పాస్టర్లు.............. యెషయా 56:11
తిండిబోతు పాస్టర్లు.............. యెషయా 56:11
వివేచన లేని పాస్టర్లు.............. యెషయా 56:11
తమకు ఇష్టమైన మార్గాలలో పోవు పాస్టర్లు.............. యెషయా 56:11
స్వప్రయోజనము విచారించే పాస్టర్లు.............. యెషయా 56:11
తమ కడుపు మాత్రమే నింపుకొని గొఱ్ఱెలను మేపని పాస్టర్లు.............. యెహె 34:8
సత్యము ప్రకటింపబడుతుండగా కలవరము చెందే అబద్ధపు పాస్టర్లు.............. అ॥కార్య 4:1
సత్యసంబంధులను విమర్శించే పాస్టర్లు.............. అ॥కార్య 4:9
యషువ మెస్సీయ నామము ప్రకటింపబడుటకై సత్యసంబంధులను బెదరగొట్టే పాస్టర్లు.. అ॥కార్య 4:17
యషువ మెస్సీయ నామమునుబట్టి మాటలాడకూడదని బెదిరించే పాస్టర్లు......... అ॥కార్య 4:18
సత్యసంబంధులను చెరసాలలో వేయించే పాస్టర్లు.............. అ॥కార్య 5:18

ఇంకా ఎంత లిస్ట్ వెతికి వ్రాయమంటారు? పాస్టర్ల మోసం నుండి వచ్చిన పత్రికయే "సత్యమునకై పోరాటం". ఎంతోమంది నమ్మకద్రోహులైన పాస్టర్ల మోసాలను రుచిచూసి, విశ్వాసులు వాళ్ళ మోసాలకు బలి అవ్వకుండా కాపాడుటకే మా ఈ ప్రయత్నం. బోధకులనందరినీ ఒక ప్రక్కన ఉంచి మంచిమనస్సుతో వాక్యమును ధ్యానించడం నేర్చుకోండి. అప్పుడు సత్యము మీకు తెలుస్తుంది. పక్షపాత ధోరణి మాని పవిత్రమైన మనస్సుతో వాక్యమును చూడండి. ఎంతో మంచి మనస్సు పరమతండ్రి మీకు అనుగ్రహిస్తాడు. ఆయన శాంతి, సమాధానం మీ ఆత్మకు లభిస్తుంది. అప్పుడు మోసకరమైన పాస్టర్లనుండి మీరు రక్షించబడతారు.

**–బ్రదర్ ఐజక్ ఇ. కుసుమ**

# తండ్రియైన ఎలోహీం అసలు పేరేంటి?

ప్రియసహోదరులు డా॥ప్రొ॥లాజరస్ ప్రసన్నబాబు.,M.A, B.L, M.B.Th, Ph.D గారూ యషువ మెస్సీయ నామము మీద మీకు 122 రిఫరెన్సులు క్రిందటి పత్రికలో వ్రాసాను. చదివిన చాలా మంది మావారు సంతోషపడ్డారు. మీ వారు తెల్సుకున్నారు. మీరు మౌనం వహించారు. మీరు లేఖనములలో దిట్ట అయితే భావమే ముఖ్యము అనేదాని మీద లేఖనాలనుండి నేను చూపించినట్లుగా మీరు కూడా వాక్యములు చూపించండి. ఎందుకంటే మన వ్యాఖ్యానము కన్నా వాక్యములు చూపించుటే మంచిది. సత్యసంబంధులు అందరూ వాక్యాన్ని ప్రేమిస్తారు గాని వ్యాఖ్యానాన్ని ప్రేమించరు. గనుక మీరు వ్యాఖ్యానించడం మానేసి వాక్యములు చూపించడం నేర్చుకోండి. తద్వారా అందరికీ మేలు కలుగుతుంది.

– మీ డాడీ గారైన PDS గారిని నేను కూడా అభిమానిస్తాను, గౌరవిస్తాను. కాని వాక్యంలో తప్పు చెబితే ఊరుకోను, ఖండించక మానను(యోబు 32:4–22) 1992వ సం॥లో జయశాలి ప్రకటన 6:22 ని గూర్చి ఆయనతో నేను వివాదపడ్డాను. మీ అందరికీ తెలుసు ఆరోజు మీరు చేసిన గొడవ, మాట్లాడిన మాటలు, చేసిన హేళన, నేను మరచిపోలేదు. కాని నాకు తెలుసు మీరంతా తప్పులో ఉన్నారని. నేను ఒంటరిగా వచ్చాను, ఒంటరిగానే స్టేజీమీద కూర్చున్నాను, ఒంటరిగానే మాట్లాడాను, నాకు మద్దత్తుగా ఒక్క వ్యక్తికూడా లేడనే సంగతి మీ అందరికీ తెలుసు. అయినా నేనుతెల్సుకున్న నిజాన్ని నిర్భయంగా మీ అందరి లో చెప్పాను. మీరంతా నన్ను చాలా నీచంగా అవమానించారు.అవమానమనేది నీతిమంతులకు జరిగే సన్మానము (అ॥కార్య 5:41,42) అది మీకు అర్థం కాక ఎంతో సంతోషపడిపోయారు. ఆ మరుసటి రోజు నన్ను అవమానపరచిన ఒక వ్యక్తి పాస్టర్. పి.యల్. పరంజ్యోతి గారి వద్దకు వెళ్ళి రాత్రి జరిగిన సంగతి చెప్పగా, ప్రకటన 6:2 లోని గుఱ్ఱము సాతాను అని ఆయన చెప్పడంతో సిగ్గుపడి వచ్చి నన్ను క్షమాపణ కోరాడు. మీరంతా కోతుల్లా పిచ్చి పిచ్చి ఉత్తరాలు వ్రాస్తూ చాలా నీచంగా ప్రవర్తించారు. మీ తండ్రి గారైన PDS గారు 10–12 సం॥ల తర్వాత ప్రకటన 6:2 గుఱ్ఱమును నకిలీ అని స్టేజీ మీద చెప్పినప్పుడు మీరంతా ఏమయ్యారో మీకే తెలుసు. గనుక సహోదరుడా! చిన్న వాళ్ళు ఎవరు చెప్పినా ప్రజలు వెంటనే వినరు (అ॥కార్య 12:13–16) ప్రజలు(విశ్వాసులు) ఎంతసేపూ పెద్దపెద్ద బోధకులనబడిన వారిలోనుండే ఎలోహీం మాట్లాడతాడని అనుకుని భ్రమపడుతుంటారు (యోబు 32:7,8) కాని అది తప్పు అని బైబిలు ఖండితంగా చెప్తుంది (యోబు 32:9) పరమతండ్రి ఎవరి ద్వారా మాట్లాడతాడో ఈ క్రింది వాక్యములు చదివి గ్రహించండి. 1కొరింథీ 1:26–29, లూకా 10:21.

గనుకనే మీలాంటి పెద్దపెద్దలైన మరియు వన్ అండ్ ఓన్లీ ఆత్మజ్ఞానులకు, దైవజ్ఞానులకు ఆయన విషయములు బయలుపరచుటలేదు. (మీరు నిజంగా జ్ఞానులైతే ఆయన నామం మీకు తెలిసి ఉండాలి. ఎందుకంటే "జ్ఞానముగలవాడు నీ నామమును లక్ష్యపెట్టును" అని మీకా 6:9 ఋజువుపరుస్తుంది.) విశ్వాసులు గుడ్డివారై మీలోంచి పరమతండ్రి మాట్లాడుచున్నాడని భ్రమపడుతున్నారు. చూసారా! బైబిలు వాక్యం ఎంత రివర్స్‌గేర్‌లో ఉందో మహా మహా ఘనతవహించిన వారు ఉండగా, యావె వాక్యము అరణ్యములో ఉన్న యోహాను నొద్దకు వచ్చినది(లూకా 3:1,2) మీరు లోక సంబంధముగా హీరోలు అయ్యితే అయ్యి ఉండొచ్చేమో గాని వాక్యంలో మాత్రం జీరోలే. 1992లో నేను చెప్పాను మీ దగ్గర పిడి తప్ప కత్తి (వాక్యము) లేదని. గనుక సహోదరుడా! వాక్యముపై తిరుగుబాటు మానేసి మొదటి శాతాబ్దపు బోధ నిమిత్తమై పోరాడుము. సత్యమును ప్రజలకు తెలియపర్చుము. తరతరములకు ఇది నా జ్ఞాపకార్థ నామము అని నిర్గమ 3:15లో మోషేతో పరమతండ్రియైన యావె చెప్తున్నాడు. మీరు ఇంకొక విషయం గుర్తుంచుకోండి. రోమా 9:17., యావె అను ఆయన నామము భూలోకమందంతట (ఐగుప్తులోనేకాదు) ప్రచురమగుటకు ఫరో నియమింపబడ్డాడు. అది ఈ కాలంలో మా ద్వారా అనేకమందికి ఆయన నామము ప్రకటించబడుచున్నది. ఫరో వలె మీరు అడ్డువచ్చి ఏమీ చేయలేరు. భాషభాషకు, ప్రాంతానికి మరో ప్రాంతానికి పేరు మారదండి. భూలోకమంతా ఆయన నామం యావె, యషువ మెస్సీయ అని ప్రచురింపబడుతుంది. దీనిని కాదనే హక్కు అబద్ధబోధకులైన మీకు లేదు. ఈ నామముపై మీరు ఎంత తిరుగుబాటు చేస్తే అంత స్పీడుగా ప్రచురించబడుతుంది. అన్ని నామములకన్నా పై నామము యావె, యషువ మెస్సీయ నామము. క్రైస్తవ బోధకులైన మీరు మమ్మలను విమర్శింపసరిపోరు. యావె నామమును దూషించిన వారికి మోషే మరణశిక్ష విధించాడు. లేవీ 24:10।17., గనుక సాహసించి మరణకరమైన పాపములు చేయకండి. సంఖ్యా 15:29–31. చాలా మంది క్రైస్తవ బోధకులు, ఈ నామముపై తిరుగుబాటు చేస్తూ ప్రజలను/విశ్వాసులను మోసగిస్తున్నారు. ఆది అపోస్తలులు బోధించిన నామమును మరుగుచేసి బైబిలు సొసైటీ వారి డూప్లికేట్ నామమును సువార్త అంటూ నకిలీసువార్త చేస్తున్నారు. ఆఖరికి పరిశుద్ధాత్మపూర్ణులం అని చెప్పుకునే వారు సహితం ఈ డూప్లికేట్ నామమును సువార్త అంటూ నకిలీ సువార్త ప్రకటిస్తున్నారు. ఇది క్షమింపతగని నేరం. యేసు అను శబ్దమునకు (మత్తయి 1:21 ఫుట్‌నోట్), క్రీస్తు అను శబ్దమునకు(మత్తయి 1:1 ఫుట్‌నోట్) అని బైబిల్ సొసైటీ చెప్తుంది. యేసుక్రీస్తు నామము (అ॥కార్య 2:38) అని ఇంకొకచోట చెప్తుంది. ఇంతకీ యేసుక్రీస్తు అనేది శబ్దమా లేక నామమా? తెలుగు భాషలో ఆరితేరినట్లు మాట్లాడుచున్న మీకు అసలు యేసుక్రీస్తు అనేది తెలుగుపేరేనా? ఖచ్చితంగా అది తెలుగుపేరని ఋజువుపర్చగలరా? తెలుగు డిక్షనరీ తీసుకొని యేసు=రక్షకుడు, క్రీస్తు=అభిషిక్తుడు అని నాకు చూపించండి. చూపించలేరు. ఇది ఒక సంకరనామము, క్రొత్తగా తర్జుమాదారులు కనిపెట్టిన నామము అని బైబిల్ సొసైటీవారే ఒప్పుకుంటుంటే మీరేంటి, మీ వ్యాఖ్యానము ఏమిటి? "బైబిల్ సొసైటీ వారి మోసము–1" అనే మా పత్రికలో బైబిల్ సొసైటీ వారి లెటర్ చదవండి. ఈ విషయం మీకు తెలుస్తుంది.

– ఆఖరిగా, మీరు అనేకమైన తప్పుడు మాటలు వ్రాసారు. వీ వ్రాతలనుబట్టి మీకు బైబిల్ జ్ఞానము లేదని అర్థం అయ్యింది. అందుకే వాటికి నేను సమాధానం వ్రాయడంలేదు. నేడైనా మీరు కళ్ళు తెరవండి, సత్యమును అంగీకరించండి. మీరు చెడిపోయింది కాకుండా మీ విశ్వాసులను కూడా చెడగొట్టకండి. ప్రకటన 6:2 జయశాలి విషయంలో మీ నాన్నగారైన PDS గారు 12సం॥ల తర్వాత ఎలా సత్యాన్ని గ్రహించారో, అదే రీతిగా మీరు కూడా ఈ సత్యాన్ని గ్రహిస్తారు. అది తప్పదు ఎందుకంటే "అప్పుడు యావె నామమును బట్టి ప్రార్థన చేయువారందరూ రక్షణ పొందుదురు." అ॥కార్య 2:21. రక్షణ పొందాలంటే ఆయన నామమును అంగీకరించవలెను.

# యషువ మెస్సీయ కాడా?-6 సీరియల్

మొదటి శతాబ్దంలోని అబద్ధ బోధలలో ముఖ్యమైనది యషువ మెస్సీయ కాదు అనునది. అందువలననే అపోస్తలులంతా యషువయే మెస్సీయ అని బోధించుకుంటూ వచ్చారు.

అపోస్తలుడైన కేఫా (పేతురు), సౌలు,అపొల్లో మొ॥గు లేఖనములయందు విశ్వాసులైన వారు యషువయే మెస్సీయ అని బోధించుకుంటూ వచ్చారు. (అ॥కార్య 9:22, 17:3, 18:5,28)
అపోస్తలుడైన యోహాను అయితే యషువ మెస్సీయ కాదు అను వాడు అబద్ధబోధకుడని ఒక్క ముక్కలో తేల్చి పారేశాడు (1యోహాను 2:22)

సహజంగా యషువ మెస్సీయ కాదు అని బోధించువారు యూదులు మాత్రమే: వీరు ఎంతసేపూ తోరా, తోరా అంటూ ఆదికాండం నుండి మలాకి గ్రంథం వరకే నమ్ముతూ, వాటిలో లేని తప్పుడు ఆచారములు, పడికట్లు పెట్టుకుని జీవిస్తూ తోరాని త్రోసివేసేవారు. దానిని యషువ ఖండించెడివాడు (మత్తయి 15:1–14) యషువ ఖండించినపుడెల్లా వారు అభ్యంతరపడెడివారు (మత్తయి 15:12) యషువ మాటలకు, ఆయన చేసే పనులను చూసి అప్పుడే ఆనందపడెడివారు, అప్పుడే అభ్యంతరపడెడివారు. ఆయన పుట్టుక దగ్గరనుండీ చనిపోయి తిరిగి లేచిన తరువాత వరకు కూడా వాళ్ళు అభ్యంతరపడుతూనే ఉన్నారు. వాళ్ళ అభ్యంతరములలో నుండే వారి పితరులు తరతరములలోనూ అభ్యంతరపడుతూ యషువను మెస్సీయగా అంగీకరించలేక పోయారు, పోతున్నారు. ఈ తరంలో ఇలాంటి వారు ఎత్తిచూపిన అభ్యంతరములకు జవాబుగా యూదులలోనుండి యషువను మెస్సీయగా అంగీకరించిన డాక్టర్ మైఖేల్ ఎల్. బ్రౌన్ అను ఆయన యషువయే మెస్సీయ అని ఋజువుచేయుచూ యూదులకొరకు 5 గ్రంథాలు వ్రాసారు. యూదులు చెప్పు ప్రతీ అభ్యంతరమునకు ఆయన సమాధానములు చెప్పుట జరిగినది. ఆ 5 పుస్తకములు మా వద్ద కలవు.

1. General Objections 19 — సామాన్య అభ్యంతరములు 19
2. Historical Objections 16 — చారిత్రక అభ్యంతరములు 16
3. Messianic Prophecy Objections 39 — ప్రవచనాత్మక అభ్యంతరములు 39
4. Theological Objections 28 — వేదాంతపరమైన అభ్యంతరములు 28
5. New Testament Objections 34 — క్రొత్త నిబంధన అభ్యంతరములు 34

ఇంటర్నేషనల్‌గా యషువ మెస్సీయ కాదు అని బోధించే అబద్ధబోధకులంతా ఈ పుస్తకాలు చదివి నోరు మూసుకున్నారు. ఎందుకంటే వాళ్ళు చూపించే ప్రతీ పనికిమాలిన అభ్యంతరములకూ ఆయన సమాధానం వ్రాసాడు. మీలో ఎవరైనా ఆసక్తి పరులుంటే మా లైబ్రరీకి వచ్చి చదువుకోవచ్చును. యషువను మెస్సీయగా నమ్మలేని యూదులు ఎంతసేపు ఆయనను శోధించుచు, సూచకక్రియలు చేయమని అడిగెడి వారు (యోహాను 2:19–21, 7:32–38) ఇలా మొదటి శతాబ్దం నుండీ నేటివరకు వీళ్ళ బ్రతుకులలో అభ్యంతరములు తప్ప అర్థం చేసుకునే ఆత్మ వీళ్ళకు లేదు, పరమతండ్రి యివ్వలేదు. గనుకనే యూదులు అంధులు; ఈ మాట యషువ అనేసరికి చాలా బాధపడ్డారు. (యోహాను 9:39–41, 12:40) గనుక గుడ్డివాళ్ళకు ఏమి చూపించినా ఏమి చూడగలరు? రోమా 10,11 అధ్యాయములు చదివితే యూదులు అంతరంగ స్థితి ఎలా ఉందో ఆనాటి అపోస్తలుడైన సౌలు వ్రాసాడు. నేడు మనమధ్య యషువ మెస్సీయ కాదు అని బోధిస్తున్న వారి బ్రతుకు కూడా వాళ్ళ బ్రతుకులాంటిదే. గనుక వాళ్ళ విషయంలో మనం జాగ్రత్త వహించవలసియున్నది.

మూడు సం॥ల క్రిందట ఒకరోజు ముగ్గురు ముస్లిం సోదరులు మా వద్దకు వచ్చారు. వారిని చూసి బహుశా వారు ముస్లిం మతం నుండి క్రైస్తవులుగా మారి ఉండవచ్చు, ప్రార్థనకు వచ్చారని తలంచాను. తీరా వారిని ఆరా తీయగా వారు అనేకమంది క్రైస్తవులను ముస్లిములుగా మారుస్తూ సేవచేస్తున్న వ్యక్తులని ఋజువయ్యింది. వారు నాకు పవిత్ర ఖురాన్ మరియు కొన్ని పుస్తకములు ఇచ్చారు. నా దగ్గర ఉన్న ఖురాన్‌ని కూడా వారికి నేను చూపించాను. వారు ఎంతో ప్రేమతో వారి మీటింగ్స్‌కి రమ్మని ఆహ్వానించారు. కాని నేను "మీకు–మాకు కుదరదు: మీ విశ్వాసం వేరు– మా విశ్వాసం వేరు. మన మధ్య మతకలహాలు రాకూడదు గనుక వెళ్ళిపోండి" అని చెప్పాను. అలా కాదు, మేము అలాంటి వ్యక్తులం కాము, మిమ్మును ప్రేమతో ఆహ్వానిస్తున్నాము. మేము బోధిస్తాము తర్వాత మీరు బోధించవచ్చు మా వారు మిమ్మును ప్రశ్నలు అడుగుతారు, మీ వారూ మమ్మును అడగవచ్చును. అంతా ప్రేమపూర్వకంగానే జరుగుతాది కాని కొట్లాటలకు, గొడవలకు తావుండదు. ఇష్టమైతే అంగీకరించవచ్చు కష్టమనుకుంటే మానెయ్యవచ్చు అని అన్నారు. సరే అనుకుని 17–8–06న భీమవరంలో వారి సదస్సుకు వెళ్ళాము. అంతా ప్రేమపూర్వకంగానే జరిగింది. ఆరోజు వారి పెద్ద "పవిత్ర ఖురాన్"నుండి 3:64 వ వాక్యం తీసుకొని ఖురాన్ గూర్చి వివరించి చెప్పారు. మొదటి దైవ గ్రంథం తోరా/తనాక్ అని, అంతిమ దైవగ్రంథము ఖురాన్ అనీ, 114 అధ్యాయములు 666 వాక్యాలు వాటిలో ఉన్నవని గబ్రియేల్ దూత ద్వారా ఇవ్వబడగా 23సం॥లు పుట్టిందని చెప్పారు. అల్లాహ్(ఇది అరబ్బీపదం) ఒక్కడే దేవుడనీ, మహమ్మద్ ఆయన ప్రవక్త అనీ; అల్లాహ్ తప్ప వేరొక దేవుడు లేడని చెప్పారు. ఏ మతగ్రంథమైనా దేవుడు ఒక్కడే అంటుంది (ఖురాన్ 20:14) గనుక ఆ దేవుడే అల్లాహ్ అని ఆయన ప్రసంగించారు. తరువాత నేను అదే విషయాన్ని వివరిస్తూ: ద్వితీ 13:1–11 వాక్యాలు చదివించి, పది ఆజ్ఞలలో మొదటి ఆజ్ఞ చదివించి మేము పరమతండ్రియైన యావెను (మానవశరీరము ధరించిన యషువ మెస్సీయ) తప్ప ఎవరినీ అంగీకరించమనీ, వేరే ఏ పుస్తకాన్ని, ఆఖరికి ఖురాన్‌ని కూడా మేము నమ్మమని: ఖురాన్‌కీ బైబిలుకీ అసలు సంబంధం లేదనీ: ఖురాన్‌కీ బైబిలుకీ చాలా వ్యత్యాసములు ఉన్నవనీ కొన్నిటిని వివరించి: మీకూ మాకూ పొత్తు/సంధి కుదరదని ఖరాఖండితంగా చెప్పడం జరిగింది. ఇక జిహాద్ విషయానికొస్తే, బైబిలులో కూడా జిహాద్ లాంటిది ఉందని (ద్వితీ 13:1–11, మత్తయి 18:6), అయితే అది మానవులమైన మనము పశువుల్లా ప్రవర్తించరాదనీ, ఒకరిని ఒకరము చంపుకోవడం దైవత్వం కాదుగదా! కనీసం మానవత్వం కూడా అవ్వదని చెప్పి ముగించాము. రెండు పక్షాల వారము ప్రేమతోనే శెలవు తీసుకున్నాము. సహోదరులు భోజనమునకు పిలిస్తే వెళ్లాము వారితో తిన్నాము వచ్చేసాము. మరళా వారు మమ్మలను పిలువలేదు మేము మరళా వెళ్లలేదు. ఎందుకంటే బైబిలేమో యషువ చనిపోయి లేచాడని చెప్తుంది, ఖురానేమో యషువ చనిపోలేదని చెప్తుంది. మనం బైబిలు చదివి ఇది నమ్మాము, వారు ఖురాన్ చదివి అది నమ్మారు. ఇప్పుడు ఒకరు నమ్మినది వేరొకరిని మార్చుకోమంటే అది ఎలా జరుగుతుంది? అలా జరగాలంటే "నమ్మిక" అవసరం. తరువాత సమాజంలో వచ్చే తేడాలు, కష్టాలు, ఇబ్బందులు ఎవరు ఎదుర్కొంటారు? గనుక అది వ్యర్థము అనిపించి వారితో వివాదము మానుకున్నాము. వారి విశ్వాసం వారిది. మన విశ్వాసం మనది. బైబిలును నమ్మిన వారిలోనే 10,000 విశ్వాసములు, సిద్ధాంతములు, మిషనులు ఉన్నాయి. అట్టి కోవకు చెందినదే యూదా మతము. యూదులు కూడా యషువను మెస్సీయగా నమ్మారు. శరీరం ధరించిన యావె అంటే నమ్మరు. ప్రవక్తకూడా కాడని కొందరంటారు. కొందరైతే ప్రవక్తలాంటివాడని అంటారు. రకరకాల మనుష్యులు, రకరకాల విశ్వాసములు, మనస్తత్వాలు: ఎవరి ఇష్టం వారిది అన్నట్లు ప్రవర్తిస్తున్నారు. ముస్లింలు నమ్మినట్లే యూదులు యషువను ఒక ప్రవక్తగా నమ్ముతున్నారు. మేము అలా నమ్మడం లేదు. గనుక వారి నమ్మికతో సంబంధం లేదు.

రక్తప్రోక్షణ లేకుండా పాపక్షమాపణ లేదు అని బైబిలు ఖండితంగా బోధిస్తుంటే యూదులు కాని యూదుల్లా వేషం వేసిన సాతాను సునగోగువారు (ప్రకటన 2:9) రక్తబలిలేకుండానే ప్రార్థన ద్వారా పాపములు పోవుచున్నవని బోధిస్తున్నారు. చూడండి. ఇది ఎంత మోసమో! రక్తం చిందించుట ద్వారానే పాపము పోవుట.

1. పరమతండ్రియైన యావె రక్తంచిందించుట — ఆది3:21
2. హేబేలు రక్తము చిందించుట — ఆది 4:4/హెబ్రీ 11:4
3. నోవాహు రక్తము చిందించుట — ఆది 8:20
4. అబ్రహాము రక్తము చిందించుట — ఆది 22:13
5. యాకోబు రక్తము చిందించుట — ఆది 31:54, 46:1 మొ॥గు వారంతా మరియా మోషే,

అహరోను, తదుపరి యాజకత్వం చేసినవారు సహితం బలులు అర్పిస్తూ వారి పాపముల నిమిత్తమై ప్రాయశ్చిత్తం కలుగజేసుకొనేవారు. ప్రార్థనచేసి పాపములు పోగొట్టుకున్నారని బోధించుట తోరా/ధర్మశాస్త్రమునకు వ్యతిరేకమైన బోధ; ఆఖరికి క్రొత్త నిబంధనకు మధ్యవర్తియైన యషువ మెస్సీయ సహితం తన స్వరక్తంతో(హెబ్రీ 5:7, 7:27, 9:14,28, 10:12) పాపక్షమాపణ అందించాడు. లోకపాపమును తీసివేయు గొఱ్ఱెపిల్లగా, ప్రధానయాజకునిగా, బలిపశువుగా ఎన్నో ఆయన చేసాడు. ఆయన రక్తం ద్వారా మనుష్యులకు పాపక్షమాపణ కలిగింది, కలుగుతుంది. ఈయనను వదిలేసి, బలులతో సంబంధం లేకుండా పాపక్షమాపణ యూదులకు ఎలా కలుగుతుంది? కలుగుటలేదు. గనుక గుడ్డియూదుల బోధ విని గుడ్డివారై గుంటలో పడక (మత్తయి 15:14) మెస్సీయను నమ్మి ఆయన రక్తంలో కడుగబడి పాపక్షమాపణ పొంది పరలోకరాజ్యవారసులు కండి.

| ఎడిటర్ నోట్ | | |
|---|---|---|
| ఎడిటర్ నోట్ | ప్రియ పాఠకులకు షలోం. పత్రికను ఉచితముగా పొందుచున్నవారు తప్పక సం॥ర చందా రూ. 50/– పంపి పత్రికను పొందవలెను. ఈ పరిచర్య ద్వారా బాప్తీస్మము పొంది సత్యములో నడచుచున్న సహోదరులు తప్పక పత్రిక పరిచర్యకై సహకరించవలెను. దూరముగా ఉన్న సహోదరులు తమ కానుకలను ఆన్‌లైన్ ద్వారా పంపించవచ్చును. | Isaac E. Kusuma<br>Online A/C No. 10664134898<br>Bank Code 0885<br>SBI, Narsapur, W.G.Dt<br><br>Isaac E. Kusuma<br>Online A/C No. ABG 0361-10025001028<br>Bank Code 0361<br>Andhra Bank, Malikipuram |

# మీరు నన్నుపోలి నడచుకొనుడి

యషువ మెస్సీయ నందు ప్రియ సహోదరీ సహోదరుడా! అపోస్తలుడైన సౌలు ఈ విధంగా చెప్పుచున్నాడు. నేను మెస్సీయను పోలి నడుచుకున్న ప్రకారం మీరు నన్ను పోలి నడుచుకొనుడి. 1కొరింథీ 11:1 అపోస్తలుడై సౌలు గారు ఇంత ఖచ్చితంగా మీరు నన్నుపోలి నడుచుకొనుడి అని చెప్పుచున్నాడంటే మెస్సీయను ఎంతగా వెంబడించాడో మనం చూద్దాం. అసలు మెస్సీయగారు ఎలా నడుచుకున్నారు? మెస్సీయను పోలి సౌలు గారు ఎలా నడుచుకున్నారు? ఇప్పుడు మనం సౌలు గారిని పోలి ఎలా నడుచుకుంటున్నాం?

మొదటిగా మెస్సీయ గారు పుట్టినప్పటి నుండి ఆయన విశ్రాంతి దినమున సమాజమందిరానికి వెళ్ళినట్టు లేఖనాలు చూపిస్తున్నాయి. మార్కు 1:21, లూకా4:16 పత్రికలలో విశ్రాంతిదినమున మాత్రమే సమాజమందిరాలకు వెళ్ళి లేఖన గ్రంధంను చేత పట్టుకుని బోధించినట్టు ఋజువు పరుస్తున్నాయి అదేవిధంగా మెస్సీయ గారు చిన్నవయసులోనే తన తల్లిదండ్రులతో కలిసి యెరుషలేములో జరుగు పస్కా పండుగకు వెళ్ళినారు పండుగ అయిపోయిన తరువాత కూడా పెద్దలతో కూర్చొని వాదిస్తున్నారు. తల్లిదండ్రులు ఆయన కోసం తిరిగి వచ్చి బాధపడితే మీరు నాగురించి ఎందుకు చింతిస్తున్నారు నేను నాతండ్రి పనిలో ఉంటానని మీకు తెలియదా అని చెపుతున్నారు. లూకా 2:41. తరువాత కూడా ఏటేట పండుగను ఆచరించారు. ఆయన $3^{1/2}$ సం॥ల సువార్తలో ఆయన మ్రానుకు అప్పగింపబడే సమయానికి పస్కాపండుగను ఆచరించి ఇదే విధంగా అందరూ చేయండి అని మాదిరి చేసి చూపించారు మత్తయి 26:2 , మార్కు 14:1 లూకా 22:1 , యోహాను 2:13,23 అలాగే పర్ణశాలల పండుగను కూడా ఆయన ఆచరించారు. యోహాను 7:22 . ఈవిధంగా మెస్సీయ గారు విశ్రాంతిదినమును, నియమ నియామక కాలములను ఆచరించి మనకు మాదిరి ఉంచి వెళ్ళినారు.

అపోస్తలుడైన సౌలుగారు గమాలియేలు పాదముల యెద్ద ధర్మశాస్త్రమును నేర్చుకున్నవాడు. అ॥కార 22:3 బెన్యామీను గోత్రికుడు. అటువంటి సౌలుగారు మెస్సీయను అంగీకరించిన యూదులను చంపుటకు తాకీదు వ్రాయించుకుని అ॥కార్య 9:1 వెళ్ళుతున్న సమయములో దమస్కు దగ్గర యషువ మెస్సీయ కనబడి సౌలుగారు చేయుచున్న పని ఎంత కఠినమైనదో ఎవరిని హింసిస్తున్నాడో తెలియజెప్పి అ॥కార్య 13:4, ఆయన నిమిత్త శ్రమలు పడే సాధనముగా ఏర్పరచుకున్నారు అ॥కార్య 13:16. అప్పటి నుండి సౌలు గారు యషువయే మెస్సీయ అని ప్రతీ సమాజమందిరములోను విశ్రాంతిదినమున బోధించుచూ అ॥కార్య 13: 14 ఉన్నారు. అంతేకాదు మెస్సీయ గారు చూపిన మాదిరి చోప్పుననే పండుగలను అనగా పస్కాపండుగను అ॥కార్య 20:7 పులియని రొట్టెల పండుగను అ॥కార్య 20:6 , పెంతెకోస్తు పండుగను అ॥కార్య20:16 అచరించుచూనే ఉన్నారు. అందుచేతనే సౌలుగారు అంత ఖచ్చితంగా నేను మెస్సీయ ను పోలి నడుచుకున్న ప్రకారం మీరు నన్ను పోలి నడుచుకొనుడి అని చెప్పుచున్నాడు.

ఇప్పుడైతే మనం ఏవిధంగా నడుచుకుంటున్నాం? చూద్దాం మెస్సీయగారు సౌలుగారు విశ్రాంతిదినమున సమాజమందిరాని వెళ్ళి బోధిస్తే ఈ లోక క్రైస్తవులు ఆదివారం వెళ్తున్నారు. చాలా మందికి విశ్రాంతిదినమంటే ఏరోజు అనే విషయముకూడా తెలియని స్థితిలో ఉన్నారు. విశ్రాంతిదినము ఏరోజు అనేది పరిశుద్ధగ్రంధమే చెపుతుంది. మత్తయి 28:1 విశ్రాంతిదినము గడచిపోయిన తరువాత ఆదివారమున అని ఉంటుంది. అంటే దాని అర్థం ఏమిటి? విశ్రాంతిదినము ఏరోజు? ఏరోజు గడచిన తరువాత ఆదివారము వస్తుంది. ఈమాత్రాం కూడా అర్థంకాని జనాంగం ఉన్నారంటే .... మాకు జ్ఞానం లేదు అంటారు కొందరు. అసలు జ్ఞానం అనేది ఎక్కడ ఉంది? మనకు అది ఏవిధంగా వస్తుంది? అనే విషయము తెలుసుకుంటే సరి. యావె యే జ్ఞానమిచ్చువాడు సామెతలు 2:5 . యావె యందు భయభక్తులు కలిగి యుండుట జ్ఞానమునకు మూలము సామెతలు 9:10 జ్ఞానము కొదువగా ఉన్నవారు ఎలోహీంని అడుగవలెను అప్పుడది వారికి అనుగ్రహించబడును యాకోబు 1:5 అని ఎలోహీమైన యావె చెపుతున్నారు. కాబట్టి ప్రియ సహోదరీ సహోదరుడా మీలో ఎవరికైనా జ్ఞానం తక్కువగా ఉంటే మీరు ఎలోహీంని అడగండి. అడుగుడి ఇవ్వబడును మత్తయి 7:7 అని చెప్పుచున్నాడు. సరే యషువ మెస్సీయ విశ్రాంతిదినమును పాటించినారు. అపోస్తలుడైన సౌలుగారు విశ్రాంతిదినమును పాటించినారు. కాని ఈనాటి క్రైస్తవులు మాత్రం ఆదివారమున ఆరాధించుచున్నారు. ఆదివారం ఆరాధన చేయమని ఎక్కడా కూడా చెప్పలేదు. చెప్పిన దినమున మాని చెప్పని దినమున ఆరాధన చేస్తే తండ్రికి అంగీకారం కాదు. ఆయన విశ్రాంతిదినమును పరిశుద్ధపరచి, ఆశీర్వదించి ఆదికాండం 2:3, 4వ ఆజ్ఞగా యిచ్చి నిర్గమ 20: 8 ఆయనే ఈలోకానికి మానవునిగా వచ్చి ఆ విశ్రాంతిదినమును పాటించి లూకా 4:16 మనకు మాదిరిగా ఉంచితే 1పేతురు 2:21 మనం ఆయన మాటను దిక్కరించి ఆయన ఆజ్ఞను మీరి పాపము చేయుచున్నాము. ఆజ్ఞ అతిక్రమమే పాపము 1యోహాను 3:4 . ఇట్టి పాపము చేయుచున్న క్రైస్తవులు పరలోకం ప్రవేశించగలరా? అన్ని ఆజ్ఞలు పాటించి ఒక్క ఆజ్ఞవిషయములో తప్పిపోతే అన్నిటిలోను తప్పిపోయినట్టే నని వాక్యం చెపుతుంది. యాకోబు 2:10 అంతేకాదు ఆయన ఇచ్చిన నియమనియామక కాలములను వదిలి లోకానుసారమైన వ్యర్ధ పండుగలును ఆచరిస్తున్నారు. జనవరి 1 నూతన సం॥రమని అర్ధరాత్రి 12 గంటలకు గంతులు వేయుచున్నారు. కాని తండ్రి మాత్రం నీసాను మాసం మీకు మొదటి నెల అని చెప్పుచున్నారు. అంతేకాదు అస్తమయము ఉదయము కలుగగా ఒక దినమాయెను అని సెలవిచ్చినారు. అంటే అస్తమయము ఎప్పుడు కలుగుతుంది? సాయంకాలం. కాబట్టి సాయంకాలం నుండి రోజు మొదలవుతుంది. అంతేకాని అర్ధరాత్రికానేకాదు. అని ఖచ్చితంగా లేఖనగ్రంధం ఋజువుపరుస్తుంది. ఇక గుడ్‌ఫ్రైడే ఇది ఒక గుడ్డిఫ్రైడే. ఉదాహరణకు అసలు ఎవరైనా శుక్రవారం చనిపోతే ప్రతీ సం॥రం చనిపోయిన రోజు శుక్రవారం వస్తుందా? వీళ్ళకు అసలు అర్ధం అవుతుందా ఈ బోధకుల బోధ గుడ్డిగా గుడ్డిఫ్రైడేగురించి ఈ గుడ్డిబోధకులు చెప్తుంటే ఈ విశ్వాసులు అంతకన్నా గుడ్డివారు. అంతేకాని అసలు ఎందుకు ప్రతీసం॥రం శుక్రవారమే వస్తుంది అని ఏ ఒక్క బోధకుడ్ని నిలదీసి అడగడంలేదు. ఇంక క్రిస్మస్ విషయానికి వస్తే అసలు క్రిసమస్ అనేది పరిశుద్ధ గ్రంథంలో లేనే లేదు. కాని ఈ క్రైస్తవులు అంతా క్రిస్మస్ రోజున మెస్సీయ పుట్టాడని పండుగ చేస్తున్నారు. అసలు ఎవరైన ఒక వ్యక్తి జన్మదినం సంవత్సరంలో ఒక్కరోజు మాత్రమే వస్తుంది. కాని ఈనాటి క్రైస్తవులకు ఒక్కొక్కరికి ఒక్కోరోజు. పోని నిజంగా పరమతండ్రి డిసెంబరు 25న పుట్టి ఉంటే భూలోకమంతా అదే రోజు అంటే డిసెంబరు 25న మాత్రమే చేయాలి. డిసెంబరు నెల అంతా కాదు కదా! కానీ ఇక్కడ ఎవరి ఇష్టం వచ్చిన రోజున, ఎవరికి వారికి అనుకూలమైన రోజున చేయడం అనేది ఎంతవరకూ సమంజసమో మిమ్మల్ని మీరే పరిశీలించుకోండి. మీ మనస్సాక్షిని మీరే అడగండి. మీకే సమాధానం దొరుకుతుంది. ప్రతీ విశ్వాసీ కూడా భక్తి విషయములో స్వపరీక్ష చేసుకుంటూ ఉండాలి. నీ ప్రవర్తన ఎలా ఉందో నీవే చూసుకోవాలి. ప్రసంగి 5:1. అంతే కాక పరిశుద్ధ గ్రంథాన్ని పరిశీలించి చదవాలి. యెషయా 34:16 అలా పరిశీలించి చదివినప్పుడు మాత్రమే పరిశుద్ధ గ్రంథంలో ఉన్న విషయాలును పరమతండ్రి బయలుపరుస్తాడు. అంతేకాని ఏదో ఆదివారం చర్చికి వెళ్ళామా, పాట పాడామా, రొటీన్‌గా సాక్ష్యం చెప్పామా, చందా వేసామా, వచ్చామా అనుకుంటే సరిపోదు. దీనివలన పరలోక రాజ్యం చేరలేరు. ఈ లోకంలో బ్రతకడం కోసమే అయితే పరమతండ్రిని నమ్ముకోవలసిన అవసరమే లేదు. రాయినో, రప్పనో, చెట్టునో, పుట్టనో నమ్ముకున్నా బ్రతికేయవచ్చు. కాని మనిషి చనిపోయిన తరువాత వెళ్ళే ప్రదేశం ఒకటి ఉంది. దానిని పరలోకరాజ్యం అంటారు. ఆ రాజ్యానికి వెళ్ళాలంటే మాత్రం ఖచ్చితంగా మెస్సీయను పోలి నడచుకోవాలి. మెస్సీయకు వ్యతిరేకంగా, విరుద్ధంగా బోధించేటటువంటి అబద్దబోధకులు, గుడ్డిబోధకులను వెంబడించేటటువంటి గుడ్డివిశ్వాసులు ఉన్నంతకాలం ఈ బోధకులు ఈ విధంగా విశ్వాసుల్ని మోసంచేస్తూ హోషేయా 4:8 వీళ్ళకు డబ్బులు వస్తాయి కాబట్టి ఇంకా ఈ విధంగానే ఉండాలని కోరుకుంటారు. తప్పంతా విశ్వాసులదే. బోధకుడికన్నా విశ్వాసికే రెండంతలు శిక్ష ఉంటుంది. బోధకులు చెపుతారే కాని చేయరు మత్తయి. 23:3 బోధకులు చెప్పింది అలా ఉన్నదో లేదో లేఖనగ్రంధం నుండి పరిశీలన చేసుకోవలసిన బాధ్యత విశ్వాసులదే అ॥కార్య 17 :11 కాబట్టి ప్రియ విశ్వాసులారా మేలుకొండి. నిత్యరాజ్యం చేరుకోవాలనుకున్నావారలారా లేఖనగ్రంధంను పరిశీలించండి. మెస్సీయగారు ఎలా నడుచుకున్నారో, సౌలుగారు మెస్సీయను పోలి ఏవిధంగా నడుచుకున్నారో, సౌలుగారిని పోలి మనం ఎలా నడుచుకుంటున్నామో లేఖనాలనుండి రెండు విషయాలను పరిశీలిస్తేనే మనం ఏఒక్కటి కూడా సరిగా నడుచుకోవడంలేదు. కాని ఈబోధకులు ఇదే వాక్యం చెప్పుతుంటే ఏఒక్క విశ్వాసి కూడా మెస్సీయ గారు ఎలా నడుచుకున్నారు? సౌలుగారు ఎలా నడుచుకున్నారు? మనం ఎలానడుచుకుంటున్నాం? అని వాక్యం చెప్పిన బోధకుడ్ని అడిగారా? వాక్యంమాత్రం చదువుతున్నారు. నిత్యరాజ్యం చేరుకోవాలనుకునే ప్రతీ విశ్వాసికూడా లేఖనగ్రంధంనందున్న సత్యము ను బాగుగా పరిశీలించి ప్రసంగి 7:24 తెలుసుకుని దాని ప్రకారం నడుచుకుంటున్నామా లేదా అని తమ్మును తాము స్వపరిక్ష చేసుకుని గలతీ 6:4 మన రక్షకుడు విమోచకుడు నైన యషువమెస్సీయను అంగీకరించి ఆయన పరిశుద్ధనామమున బాప్తిస్మము పొంది ఆయన స్వహస్తాలతో వ్రాసి ఇచ్చిన ఆజ్ఞలను పాటించి ఆయన యొక్క నియమనియామక కాలములను అనుసరించి యషువ మెస్సీయ వచ్చే రెండవ రాకడలో బుద్ధిగల కన్యకవలె మత్తయి 25:1-13 సిద్ధపడి ఆయనను నెదుర్కొనుటకు సంసిద్దులమౌదాం! యషువ మెస్సీయ నామమున మీ అందరికి షలోం.

- జయ

# బైబిలు పుస్తకములు వ్రాయబడిన కాలము

## ధర్మశాస్త్ర గ్రంథములు

| వ్రాయబడినకాలము(బి.సి) | పుస్తకములు | హెబ్రీ పేర్లు |
|---|---|---|
| 4004-1800 | ఆదికాండము | Beresheeth |
| 1440-1400 | నిర్గమకాండము | Shemoth |
| 1440-1400 | లేవీయకాండము | Wayiqra |
| 1440-1400 | సంఖ్యాకాండము | Bamidbar |
| 1440-1400 | ద్వితీయోపదేశకాండము | Devarim |

## చారిత్రక గ్రంథములు

| కాలము(బి.సి) | పుస్తకములు | హెబ్రీ పేర్లు |
|---|---|---|
| 1400-1380 | యెహోషువ | Yahoshua |
| 1380-1050 | న్యాయాధిపతులు | Shophtim |
| 1200-1150 | రూతు | Root |
| 1050-1010 | 1సమూయేలు గ్రంథము | Schmuel Alef |
| 1010-0970 | 2సమూయేలు గ్రంథము | Schmuel Bet |
| 0970-0853 | 1రాజులు గ్రంథము | Melechim Alef |
| 0853-0597 | 2రాజులు గ్రంథము | Melechim Bet |
| 1010-0970 | 1దినవృత్తాంతములు గ్రంథము | Divre HaYamim Alef |
| 0970-0538 | 2దినవృత్తాంతములు గ్రంథము | Divre HaYamim Bet |
| 0538-0457 | ఎజ్రా | Ezrah |
| 0445-0425 | నెహెమ్యా | Nechemyah |
| 0483-0473 | ఎస్తేరు | Hadasah |

## కావ్య గ్రంథములు

| కాలము(బి.సి) | పుస్తకములు | హెబ్రీ పేర్లు |
|---|---|---|
| 2000-1800 | యోబు గ్రంథము | Iyov |
| 1010-0538 | కీర్తనలు గ్రంథము | Tehillim |
| 0970-0930 | సామెతలు | Mishle |
| 0970-0930 | ప్రసంగి | Echah |
| 0930-0963 | పరమగీతములు | Shir HaShirim |

## పెద్ద ప్రవక్తల గ్రంథములు

| కాలము(బి.సి) | పుస్తకములు | హెబ్రీ పేర్లు |
|---|---|---|
| 0745-0695 | యెషయా గ్రంథము | Yeshayahu |
| 0626-0586 | యిర్మీయా గ్రంథము | Yirmeyahu |
| 0586-0586 | విలాపవాక్యములు | Koheleth |
| 0592-0570 | యెహెజ్కేలు | Yechezekel |
| 0608-0538 | దానియేలు | Daniyel |

## చిన్న ప్రవక్తల గ్రంథములు

| కాలము(బి.సి) | పుస్తకములు | హెబ్రీ పేర్లు |
|---|---|---|
| 0760-0720 | హోషేయ | Hoshea |
| 0840-0800 | యోవేలు | Yoel |
| 0780-0740 | ఆమోసు | |
| 0740-0586 | ఓబద్యా | |
| 0790-0770 | యోనా | |
| 0740-0700 | మీకా | Micha |
| 0630-0610 | నహూము | Nachum |
| 0606-0586 | హబక్కూకు | Chabakook |
| 0639-0608 | జఫన్యా | Tzephanyah |
| 0538-0520 | హగ్గయి | Chaggai |
| 0520-0516 | జెకర్యా | Zecharyah |
| 0430-0425 | మలాకీ | Malachi |
| 0425-0004 | నిబంధనల మధ్య నిశ్శబ్దకాలం. | |

## క్రొత్తనిబంధన

| కాలము(ఎ.డి) | పుస్తకములు | హెబ్రీ పేర్లు |
|---|---|---|
| 0058-0068 | మత్తయి సువార్త | Mattiyahu |
| 0055-0065 | మార్కు సువార్త | Yochanan-Moshe |
| 0060-0068 | లూకా సువార్త | Luka |
| 0080-0098 | యోహాను సువార్త | Yochanan |
| 0033-0062 | అపోస్తలుల కార్యములు | Maaseh Shlichim |
| 0056-0057 | రోమీయులకు వ్రాసిన పత్రిక | Romiyah |
| -0056 | కొరింథీయులకు వ్రాసిన మొదటి పత్రిక | Qorintyah Alef |
| -0056 | కొరింథీయులకు వ్రాసిన రెండవ పత్రిక | Qorintyah Bet |
| 0049-0057 | గలతీయులకు వ్రాసిన పత్రిక | Galutyah |
| 0050-0060 | ఎఫెసీయులకు వ్రాసిన పత్రిక | Ephsiyah |
| -0060 | ఫిలిప్పీయులకు వ్రాసిన పత్రిక | Phylypsiyah |
| -0061 | కొలస్సీయులకు వ్రాసిన పత్రిక | Qolesayah |
| -0051 | థెస్సలోనీకయులకు వ్రాసిన మొదటి పత్రిక | Tesloniqyah Alef |
| -0051 | థెస్సలోనీకయులకు వ్రాసిన రెండవ పత్రిక | Tesloniqyah Bet |
| 0062-0065 | తిమోతికి వ్రాసిన మొదటి పత్రిక | Timotheous Alef |
| -0067 | తిమోతికి వ్రాసిన రెండవ పత్రిక | Timotheous Bet |
| 0064-0066 | తీతుకు వ్రాసిన పత్రిక | Teitus |
| -0061 | ఫిలేమోనుకు వ్రాసిన పత్రిక | Phileymon |
| 0066-0068 | హెబ్రీయులకు వ్రాసిన పత్రిక | Ivrim |
| -0060 | యాకోబు వ్రాసిన పత్రిక | Yaakov |
| -0064 | పేతురు వ్రాసిన మొదటి పత్రిక | Kepha Alef |
| 0064-0068 | పేతురు వ్రాసిన రెండవ పత్రిక | Kepha Bet |
| 0080-0098 | యోహాను వ్రాసిన మొదటి పత్రిక | Yochanan Alef |
| 0080-0098 | యోహాను వ్రాసిన రెండవ పత్రిక | Yochanan Bet |
| 0080-0098 | యోహాను వ్రాసిన మూడవ పత్రిక | Yochanan Gimel |
| 0066-0068 | యూదా వ్రాసిన పత్రిక | Yahudah |
| 0095-0096 | ప్రకటన గ్రంథము. | Gilyahna |

**సేకరణ: సంక్షిప్త బైబిలు సారాంశ దర్శిని నుండి సేకరించబడినవి.**

Printed, Published and Owned by Isaac. E. Kusuma and Printed at Ratna Offset, Malikipuram -533 253. E.G. Dt. and Publsihed at Malikipuram Editor Isaac E. Kusuma. All rights reserved